9704849754





# మత్స్యం
# మత్స్యకార్మికుడు
# మత్స్యపరిశ్రమ

తొపారం గంగారాం బి.ఏ.
సంఘ శ్రేయోభిలాషి

అందరు దైవ స్వరూపులు

అందరికి వందనములు



**తాపారం గంగారాం**



మాజీ ముఖ్యమంత్రి గౌ. శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి గారికి
వినతి పత్రము ఇచ్చినప్పుడు తీసిన ఫోటో
చేపల వేటకు ఉచిత లైసన్సులు ఆర్డర్లు జారీఅయినవి.



శ్రీమతి & శ్రీ తౌపారం గంగారాం

# విషయ సూచిక


| క్ర.సం. | విషయము | పేజి నం. |
|---|---|---|
| 1. | జీవితగాధ | 1 |
| 3. | సంఘ ప్రచారములు-మహాసభలు | 7 |
| 4. | కార్యాచరణ రిపోర్టు 2002 - మిశ్రమ స్పందన | 8 |
| 5. | ఆంధ్రప్రదేశ్ గూండ్ల మత్స్యకారుల సంఘం | 8 |
| 6. | ప్రదేశ్ గంగ పుత్ర సంఘ స్థాపన-రిజిష్టరు | 9 |
| 7. | కులవృత్తి కూడు పెట్టదు | 11 |
| 8. | మత్స్యకార్మికుల సంక్షేమ నిధి-సమగ్రమత్స్యచట్టం | 12 |
| 9. | చదువు, విద్యా, విజ్ఞానముల ప్రాముఖ్యత | 13 |
| 10. | ఊరేగింపు-నిరాహార దీక్ష-1966 | 14 |
| 11. | గంగపుత్రులను వెనుకబడిన కులము(బి.సి.)ల గ్రూపు 'ఎ' లో చేర్చుట | 15 |
| 12. | క్రిమీ లేయర్ నిబంధనలు | 16 |
| 13. | ఇండ్ల స్థలములు ఇచ్చుట | 16 |
| 14. | గంగపుత్రులను గిరిజనుల (యస్.టి.) జాబితములో చేర్చుటకు సిఫారసు-శాసనము | 16 |
| 15. | జలాశయములలో చేపల వేటకు ఉచిత లైసెన్సులు | 18 |
| 16. | తెలంగాణ మత్స్యకార్మికుల కేంద్ర సహకార సొసైటి-ఎన్నికలు-పోలీసుల జోక్యము | 18 |
| 17. | ఆంధ్రప్రదేశ్ మత్స్యకార్మికుల కేంద్ర సహకార సంఘముల సమాఖ్య-అక్రమాలు-ఎన్నికలు | 19 |
| 18. | నాకు వ్యతిరేకముగ ప్రచారము-మా ఆఫీసుకు రిపోర్టులు-సంఘసేవకు అనుమతి | 20 |
| 19. | గూండ్ల, బెస్త కులములు-కులము కాదు కల్చర్ ముఖ్యము | 21 |
| 20. | కులములు-ఉపకులములు | 23 |
| 21. | నాయకుల లక్షణములు-సస్పెన్షన్‌లు | 24 |
| 22. | గంగపుత్ర సంఘములు-ఎన్నికలు | 25 |
| 23. | చెరువులు-మీటింగులు | 27 |

24. కౌలు పైకము వాపసు................................................................
25. ఆయకట్ విస్తరణ–చెరువుల వర్గీకరణ................................................................
26. ఇన్స్పెక్టర్‌ల నియామకం–కామారెడ్డి పెద్ద చెరువు కౌలుకు ఇచ్చుట................................
27. సొసైటీల రిజిష్టరు–రూల్సు సవరణ–అక్రమాలను అరికట్టుట................................
28. మత్స్యశాఖ మాన్యువల్–ఉద్యోగ అవకాశములు................................
29. భవిష్యనిధి(పి.ఎఫ్.) స్కీం–వృద్ధాప్యంలో సేవ–ప్రశాంతం................................
30. కొంత భూమి ప్రతి సొసైటికి ఇచ్చుట................................
31. చెరువులోని శికం భూమిని సాగు చేయుట................................
32. జిల్లా మత్స్యకార్మికుల సహకార సొసైటి నిజామాబాద్................................
33. జలక్షత్రీయ సమాజ గంగపుత్ర................................
34. చేపల మార్కెట్లు................................
35. విద్యావంతులు, ఉద్యోగులు, న్యాయవాదులు, యువకులకు సంఘం పిలుపు................................
36. ప్రమాద బీమా పథకం................................
37. ఆపద్బంధు పథకము................................
38. ప్రేమలు, పెళ్ళిల్లు, వివాదాలు, పరిష్కారములు................................
39. కుల ఖాను బావు–మీటింగులు................................
40. సంఘ పదవులు–సేవ–ప్రచారము................................
41. పడిగెల మత్స్యకారులు–పెత్తందార్ల దౌర్జన్యం................................
42. మానవసేవయే మాధవసేవ................................
43. చేసిన మంచి పనిని ప్రోత్సహించాలి................................
44. నేటి కర్తవ్యం................................
45. రెండు అవతారములు................................
46. వేదవ్యాసుని తల్లి మత్స్యకారుని బిడ్డ................................
47. ఇంటి(మారు)పేరు–గోత్రము................................

48. చేసిన కర్మలు - వాటి ఫలితములు ........................................ 41

49. చివరి మాట ........................................ 41

## వినతి పత్రములు - ప్రభుత్వము రాసిన లెటర్లు

1. తేది 10-7-1970 నాడు మత్స్యకారులను గిరిజనుల (యస్.టి.) జాబితములో చేర్చుటకు ఇచ్చిన వినతిపత్రము ........................................ 43

2. 1970 సంవత్సరములో 25 పార్లమెంటు సభ్యులు-కేంద్ర న్యాయ, సాంఘిక సంక్షేమ మంత్రి గారికి ఇచ్చిన లెటరు ........................................ 47

3. గిరిజనుల జాబితములో చేర్చుట గురించి-కేంద్ర సంక్షేమ శాఖ రాసిన లెటరు ........................................ 48

4. కుల సంఘ బాధ్యతగల పెద్దలు కోరితే సంఘసేవకు నాకు అనుమతి ఇచ్చుటకు ప్రభుత్వము రాసిన లెటరు ........................................ 48

5. తేది 9-3-1976నాడు మత్స్యశాఖలోనున్న ఉద్యోగ అవకాశములు కల్పించుటకు రాసిన లెటరు ........................................ 49

6. తేది 6-4-1977 నాడు మత్స్యశాఖలోని ఖాళీ ఉద్యోగములను మత్స్యకారులకు ఇచ్చుటకు ప్రభుత్వము అంగీకరించిన లెటరు ........................................ 50

7. తేది 15-3-2000 నాడు శీతల గిడ్డంగులు, చేప పిల్లల పెంపుకు కావలసిన భూమి సహాయము చేయుటకు ప్రభుత్వము రాసిన లెటరు ........................................ 51

8. తేది 11-12-1972 నాడు యం.ఆర్.వో. తహశీలుదారుఅనుమతితో ఎండిన చెరువులోని శికిం భూమిని సాగు చేయుటకు ప్రభుత్వము రాసిన లెటరు. ........................................ 52

9. ఇండ్ల స్థలములు ఇచ్చుటకు తేది 13-8-1974 నాడు ప్రభుత్వము రాసిన లెటరు ........ 53

10. మత్స్యకారుల పిల్లలను ప్రభుత్వ హాస్టల్‌లలో చేర్పించుట ........................................ 54

11. 50 శాతం పైకమును మత్స్యకారుల సాంఘిక, ఆర్థికాభివృద్ధికి వినియోగించుట. .......... 53

12. 1970లో మత్స్య కారులను గిరిజనుల (యస్.టి.) జాబితములో చేర్చుటకు ఇచ్చిన వినతి పత్రమునకు తెలుగు అనువాదము ........................................ 55

13. మత్స్యకారుని ఆవేదన, గేయం ........................................ 59

# 1. జీవిత గాధ

నేను పుట్టి పెరిగిన గ్రామము "తొర్తి" ఇది నిజామాబాద్ జిల్లా మోర్తాదు మండలంలో నున్నది. మా గ్రామము చుట్టు నీళ్ళతో నిండిన కందకం, గుబురు గుబురుగా చింత, వేప, రాగి, రేగి చెట్లు ఉండేవి. పచ్చదనంతో పొలాలు తోటల మధ్య వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న ముస్లిం జాగీరుదారు ఊరు. దీనికి రెండు ప్రక్కల రెండు చెరువులు. అవి దాటితే ఈత, తాటి ఇతర చెట్లతో అడవి తల్లి, ఒక ప్రక్కన గుట్టలు మరో ప్రక్కన జీవనది. ఆ పెద్ద వాగు ఒడ్డున నున్న మామిడి చెట్లపై కోతి కొమ్మచిలాంటి ఆటలు ఆడి, కాయలు తెంపి, తిని తీసుకొని పోవుచున్నప్పుడు చెట్ల కాపరి మమ్ములను పట్టు కొనుటకు రాగానే వారికి దొరకకుండ పారిపోయేవారము. ఈ గ్రామము జాతీయ రహదారి మోర్తాదుకు 4,5 కిలో మీటర్ల దూరంలో ఉన్నది. ఊరూరికి బస్సులు లేనప్పుడు కాలి నడకతో బాల్కొండకైన, లేదా డోనుకల్ వెంచిరాలకైన పోయి బస్సులో ప్రయాణం చేసేవాళ్ళం. ఆర్మూర్ వరకు నడచి పోయి వచ్చేవారము.

ఈ గ్రామము ఫ్యూడల్ వ్యవస్థగా ముస్లిం జాగీరుదారు పరిపాలనలో నుండెను. గ్రామ ప్రజలు 5 యిసాల సాగు భూమికోసం తమ స్వేచ్ఛను అమ్ముకున్నారు. కట్టుబానిసలుగా వెట్టి చాకిరీ చేసేవారు. బాల్కొండలో ప్రతీ సంవత్సరము జరుగు దర్గా, ఉర్సు ఉత్సవం కొరకు సర్వం సిద్ధం చేసేవారు. స్వర్గస్థులైన మా తాత రాజయ్యగారు గ్రామ పెత్తందార్లను ఎదిరించి, మాకు భూమి వద్దు, మేము వెట్టి చాకిరీ చెయ్యము, మా వద్దకు ఎవరు రావద్దని తిరుగు బాటు చేసినందు వలన వెట్టి చాకిరీ నుండి మమ్ములను విముక్తులను చేసినందుకు వారి ఆత్మకు శాంతము చేకూర్చుమని దేవున్ని ప్రార్థిస్తున్నాను. హైద్రాబాద్‌లోని శాలిబండలోనున్న బ్రాహ్మణ జాగీరుదారుల వద్ద మా తాతగారు చౌకిదారుగా పనిచేసియుండిరి. వారి వంశీయుల వద్దనే స్వర్గీయులైన మా నాన్న రాంకిష్టయ్యగారు కారుడ్రైవరుగా నుండిరి. వారికి ఉర్దూ, మరాఠి, తెలుగు భాషలు తెలుసు.

స్వర్గస్థులైన మా తాత పట్నం రాజయ్య గారు, స్వర్గస్థులైన రాంకిష్టయ్య, సత్యనారాయణ, నాన్న, చిన్నాన్న గార్లందరు కల్సి నివసించడానికి పెద్ద భవనము కట్టినారు. దానిని చూసి, గ్రామములోని వారందరు మమ్ములను "భంగులోళ్లు" అని పిలుస్తారు.

ఎవరైన ఊరిలోని కచేరి, దివాణం ముందు నుంచి పోవునప్పుడు చెప్పులు విడిచి, చేత పట్టుకొని వంగి, వంగి నమస్కరిస్తూ నడవాల్సిందే. ఆ నమస్కారాలను అందుకోవడానికి కచేరిలోకాని చుట్టుప్రక్కల ఎవరు లేకున్నా సరే తలెత్తుకు తిరగడం నేరం. అలా నడిస్తే మన ముత్యాలేం రాలిపోవులే అనుకొని ప్రజలు పోయేవారు. దానినొక ఆచారంగా భావించేవారు.

కరెంటు లేనప్పుడు ప్రతి రోజు సాయంత్రం మా ఇంటి ముందు ద్వారం గూటిలో మా అమ్మ స్వర్గస్థులైన బాజమ్మగారు దీపము పెడితే, ఆ దీపము నుండి చుట్టు ప్రక్కల ఇండ్ల వారు తమ దీపాలను వెలిగించుకొని తీసుకువెళ్ళేవారు. ఉన్న వారి ఇంటి నుండి దీపం తీసుకొని పోతే లేని వాళ్ళు కూడ ఉన్న

వాళ్ళవుతారని ప్రజల విశ్వాసం.

గ్రామములో మా నాన్న వలన వచ్చిన ఇల్లు, వాకిలి, పొలాలు ఉన్నవి. అవి అంటే నాకు చాలా ఇష్టము. ఆ మట్టితో ఉన్న అనుబంధం ఎంతో గొప్పది. నా చిన్నతనములో చదివిన చదువు, ఆడిన దాగుడుమూతల ఆటలు, పాటలు, మాటలు మరిచి పోలేని జ్ఞాపకాలు ఎన్నో ఉన్నాయి. సెలవుల్లో ఇతర కార్యములకు గ్రామానికి తరచుగ వెళ్ళుచుండేవాడిని. ఇప్పుడు ఆరో[illegible], ఇతర పనుల వలన సాధ్యపడుట లేదు. ఏడాదికో, ఎప్పుడో ఓసారి వెళ్తే ఆత్మీయులు, బంధువులు, స్నేహితులు, వయవయస్కులు అందరు ఆప్యాయంగా పలకరించి, కుశలమడుగుచుందురు. వారి అనురాగము, ఆదరణ నన్నెంతో ఆనందపరిచేది. కులాలతో నిమిత్తం లేకుండా గ్రామస్థులందరూ ఒకరిపై మరొకరు అభిమానము చూపుతు నాన్న, అమ్మ, మామ, బావ, అన్న, అక్క, చెల్లెలు అని వరసలు పెట్టి పిలుచుకుంటుంటే వినడానికి ముచ్చటగా ఉంటుంది.

అప్పట్లో "అయ్యగార్ల" ఇల్లే మాకు "బడి". అక్కడ పెద్ద బాలశిక్ష అనే పుస్తకము చదివించే వారు. వేమన, సుమతి, కృష్ణ శతకాలను కంఠస్థం చేయించేవారు. పూర్వకాలంలో దసరా శరన్నవరాత్రి రోజులలో బడిపిల్లలు విల్లంబులు పట్టుకొని ఉపాధ్యాయులతో కలసి శతకపద్యాలు పాడుతు, గ్రామంలోని ఇంటింటికి తిరుగుతు "అయ్యవారికి చాలు ఐదు వరహాలు-పిల్లవాండ్లకు చాలు పప్పుబెల్లాలు" అని పాడుతు గ్రామ ప్రజలను ఆనందపరచే వారము. యిప్పుడు కాలం మారుట వలన ఈ వేడుకలు అలవాట్లు కనుమరుగై పోయినాయి.

నా చిన్నతనంలో మా ఊరిలో "కలరా" అనే మహావ్యాధి వల్ల అనేకులు చనిపోయినారు. ప్లేగు ప్రతాపాన్ని చూసిన ప్రజలు భయంతో వణికిపోతూ ఇతర గ్రామాలకు తరలిపోయారు. ప్రాణరక్షణ కొరకు అందరితో పాటు మేము కూడ ముల్లె మూట సర్దుకొని ఊరు విడిచి ఆర్మూర్‌కు పోయి బంధువుల ఇంట్లో ఉన్నాము. మా అమ్మ రాత్రింబవళ్ళు కష్టపడి మమ్ములను ప్రభుత్వ పాఠశాలలో చదివించినారు. అన్ని ఆటలు, గేమ్స్ మహా చురుకుగా ఆడేవాన్ని. ఆర్మూర్ స్కూల్ నుండి వాలీబాల్, ఫుట్‌బాల్ అంతర్ జిల్లా ఆటల పోటీలలో పాల్గొనుచుంటిని. ఆర్మూర్‌లో 6వ తరగతి వరకు చదివి, నిజామాబాద్‌లో 7వ తరగతిలో ఉన్నప్పుడే హైదరాబాద్ పోయినాను. అక్కడ బడిచౌడి సుల్తాన్‌బజార్‌లో స్వర్గస్థులైన మా మేనబావ రాజయ్య గారు పనిచేస్తున్న ఇంట్లో ఉండి, కేశవమెమోరియల్ స్కూల్లో 7వ తరగతి పాసుచేసి, మూసినది ప్రక్కన నున్న సిటి కాలేజి నుండి ఉర్దూ భాష ద్వారా 10వ తరగతి పూర్తిచేసినాను. ఉద్యోగములో చేరి, వృత్తి రీత్యా హైదరాబాద్‌లోనే నివసిస్తు, తరువాత బి.ఎ. చేసి, "లా" మొదటి సంవత్సరముతో చదువు ముగించినాను. స్వయంకృషితో ఆ స్థాయికి ఎదిగినాను. విద్యా ఉద్యోగం విషయాలలో కనీసం సలహా చెప్పేవారుకూడ లేక ఎంతో అయోమయానికి గురి అయ్యాను.

తల్లిదండ్రులను "మాతృదేవోభవ-పితృదేవోభవ" అన్నారు. వారు ఎంతో శ్రమించి నా ఉన్నతికి

కారణమైన వారి సేవకు నేను చాలా ఋణపడి ఉన్నాను. వారి రుణం తీర్చటానికి ఈ జన్మచాలదు. వాళ్ళేగనక నాకీ జీవితాన్ని ఇవ్వకపోయి ఉంటే నేను ఆ పల్లెలో సాదాసీదాగా జీవించి ఉండేవాన్ని. ఇంట్లో మేము తమ్ముల్లు, స్వర్గస్థులైన శంకరయ్య, లింగమూర్తి చెల్లెలు శ్రీమతి గంగుబాయి అందరము నిరాడంబరంగా ఉండే వాళ్ళము. తల్లితండ్రులు మాకు మంచి స్నేహితులుగా ఉండేవారు. ఎంతో స్వేచ్ఛనిస్తూనే క్రమ శిక్షణ, నియమబద్ధమైన జీవనవిధానం, పనిని ప్రేమించే మనస్తత్వంతో పెంచారు. మా పై ఏ విధంగాను ఒత్తిడి చేయలేదు. వారిచ్చిన స్వేచ్ఛను ఎన్నడూ దుర్వినియోగం చేయలేదు. క్లాసులు ఎగ్గొట్టలేదు. స్నేహితులతో సినిమాలు, షికార్లకు వెళ్ళి కాలాన్ని వృధా చేయలేదు. మా అమ్మనాన్నలు సంపన్నులు కాకపోయినా భుక్తికి లోటు లేని కుటుంబములో పుట్టినాను. మా ఫుడ్డు, హెడ్డు, బ్లడ్డు, దుడ్డు అంత వారి ప్రసాదమే.

మా ఊరుకు రెండు ప్రక్కల రెండు చెరువులు, మరొక ప్రక్కన నిరంతరంగా పారే పెద్దవాగు. వేసవిలో చెరువులలో నీళ్ళు లేనప్పుడు స్నానం చేయుటకు, తాగు నీటి కొరకు వాగుకు వెళ్ళినప్పుడు ఇసుకను చూడగానే అక్కడనే కూర్చుని కాలుపెట్టి, దాని చుట్టు ఇసుక మెత్తి పిచ్చుక గూళ్ళు చేసి అందులోనే చిన్న బొమ్మ, పిచ్చుకలు ఇసుకతో చేసి ఆనందించేవాళ్ళము.

సెలవుల్లో గ్రామములో నున్నప్పుడు అందరితో కలసి కులవృత్తి చేస్తూ, కుందేళ్ళు, పక్షుల వేటకు, పుట్టలోని "యిసుల్లు" పట్టుటకు అడవికి వెళ్ళుచుంటిమి. అది ఎంతో వినోదముగ, భయముగ ఉండేది. అవసరమైనప్పుడు వలకు కావలసిన మాసకలు కట్టడము, వలను అల్లుచుంటిని. తోటి కులస్థులపై వెట్టిచాకిరి బాధలు, పెత్తందార్ల జులుం అధికముగా నుండెను. ఆనాటి నుంచే కుల సోదరులపై అభిమానము ఏర్పడినది. వారి బాధలు ఆలోచింపచేశాయి. వారి కష్టాలు తీర్చేందుకు ఉద్యమించక తప్పదని భావించినాను. ఉద్యోగంలో చేరిన తరువాత ఆ భావాలు మరింత బలపడ్డాయి. అప్పట్లోనే కమ్యూనిజం, సామ్యవాదం సిద్ధాంతాలకు, ప్రోగ్రాములకు ఆకర్షితుడైనాను. సామ్యవాదం, స్నేహం ప్రేమలాంటిది. ఓర్పు, త్యాగాన్ని నేర్పుతుందని-పెట్టుబడిదారితనం ద్వేషం ద్రోహం వంటిది, స్వార్థాన్ని కాటిన్యాన్ని పెంచుతుందని తెలుసుకున్నాను. కమ్యూనిష్టు పార్టీ కార్యకర్తగనుండి, ఆ పార్టీ విప్లవ సాహిత్యాన్ని పత్రికలు, ఇతర పేపర్లు మొదలగునవి రహస్యంగా తీసుకవెళ్ళి పార్టీ సభ్యులకు అందచేసేవాన్ని. అప్పటినుంచే స్వతంత్రభావాలు కలిగి, హింసను ఎదిరించి, శ్రమ జీవులను ప్రేమిస్తూ ఉన్నాను.

నా సాంఘిక జీవితం ఎక్కడ మచ్చలేని తెల్లకాగితం. నా హస్తం ఇచ్చినదే కాని పుచ్చుకొనలేదు. నేను ఏ విషయంలోనైన కట్టె, కొట్టే, తెచ్చే అన్నట్లు మాట్లాడటం కొందరికి ఇష్టంగా లేదు. మత్స్యకార్మికుని బిడ్డగా పుట్టి, వారికి సేవ చేసే అవకాశం రావడం నిజంగా అదృష్టమే. వారి కష్టములు పోయేటట్లు కృషి చేసి, సుఖ సంతోషములు కలిగేటట్లు చేయడమే నాకు పెద్ద రివార్డు, ఆకాంక్షగా భావించినాను. గత 50

సంవత్సరముల సుదీర్ఘకాలంలో మంచి, చెడు రెండిటిని చవిచూసాను.

మతిమరుపు ఓ వరం అంటారు. కాని నాకు అదే ఓ పెద్ద సమస్య అయినది. అప్పుడప్పుడు పేర్లు, సంఘటనలు అనుకున్న సమయమున జ్ఞప్తికి రాకపోవటం ఎంత శ్రమపడిన గుర్తుకు రాకపోవటం ఇబ్బందిగానున్నది.

నవమాసాలు మోసి కనిపెంచిన తల్లి స్వర్గీయులైన బాజమ్మగారి ఋణం తీర్చుకోవడానికి అదృష్టం ఉండాలి. మా అమ్మ కాలం చేసిన కబురు తెలిసి, పోయే సరికి అంతా పూర్తయి పోయినది. అమ్మ బతికున్నప్పుడు సంతోషంగా గ్రామమునకు వెళ్ళివస్తుండేవాణ్ణి. అమ్మకు నేనంటే ఎంతో ప్రేమ. అమ్మగుర్తొచ్చినప్పుడల్లా దుఃఖమొస్తుంది. అమ్మకడుపు చల్లన, అమ్మమాట దీవెనలు, అమ్మంటే నిస్వార్ధ ప్రేమకు చిహ్నం. ఆమె జ్ఞాపకాలు తప్ప ఓదార్పు మాటలు లేవు. భౌతికముగా ఏమి మిగుల లేదు. తండ్రి అస్తికలను గోదావరి(గంగ)లోనే కలిపేసాను.

గ్రామ ప్రజలు ఉద్యోగము కొరకు దుబాయి, ముంబయి, హైదరాబాద్ ఇతర నగరములకు, దేశములకు వలస వెళ్ళిన వారు, రాసిన లెటర్లను చదివి వారి ఆత్మీయులకు చెప్పడం, వీరు చెప్పినట్లుగ వారికి లెటర్లు రాయడం, మత్స్యకారుల సమస్యలపై ప్రభుత్వముతో ఉత్తర ప్రత్యుత్తరములు చేయుట, ఇలా చదువడం, రాయడం నాకు చిన్నప్పటినుంచి అలవాటే. అంతే కాని నేను మంచి రచయితను కాను. నా సుదీర్ఘ సంఘ అనుభవములను సాధారణ తెలుగులో రాసాను. ఆ కాలములో ఉత్తరములు చదవడం, రాయడం అంటే ఎంతో గొప్ప అనుకునేవారు.

మా నాన్నగారు కాని ఇతరులెవ్వరైన సైకిల్ తొక్కుతూ లేదా కాలినడకన వెళ్ళుచున్నప్పుడు శవయాత్ర కనిపిస్తే వెంటనే సైకిల్ దిగి రోడ్డు ప్రక్కన నిలుచుండేవారు. వారలా ఎందుకు చేస్తున్నారో అప్పట్లో నా చిన్న వయస్సులో అర్థం కాలేదు. జీవితాన్ని ముగించుకొని వెళ్ళిపోతున్న తోటి మానవుడికి శ్రద్ధాంజలి(నివాళి) అర్పించేవారేమోనని ఇప్పుడనిపిస్తోంది. అట్లే ఎక్కడికైన ప్రయాణం చేసేటప్పుడు శవయాత్ర ఎదురైతే మంచిదంటారు. ఎందుకనగా అవకాశం కలిగించిన శవం ఎవరిదైన కాసేపు మోసి కాటికి పంపడం పుణ్యకార్యంగా భావిస్తున్నారు.

ఇంటి శుభ్రత, ఇంటిని చక్కగా సరిదిద్దుకునే బాధ్యత ఇల్లాలిపై ఉంటుంది. నా భార్య శ్రీమతి రుక్మమ్మ ఆదాయ ఖర్చుల విషయంలో చాలా జాగ్రత్తగా ఉన్నది. అందుకే గృహ నిర్వహణకు కొంత పైకము ఇచ్చి. సమర్థవంతమైన గృహిణి అనుకున్నప్పుడు ఇంటి వ్యవహారములలో కొంత స్వేచ్ఛ ఇచ్చుటలో తప్పులేదని నా అభిప్రాయం. పెళ్ళయిన నుంచి స్నేహితురాలిగా, ఏ సమయానికి ఏది కావాలో, నాకేది నచ్చుతుందో అది అందించేది. ఇంటికి వచ్చిన బంధువులు, ఆత్మీయులు, స్నేహితులను "అతిథిదేవోభవ"గా భావించి సకల మర్యాదలతో ఆదరించేది. ఎంతో సహనంగా ఉంటుంది. అందువలననే ఇంటి బాధ్యతలేమి లేకుండా రాత్రింబవళ్ళు సంఘపనులలో చురుకుగా పాల్గొనియుంటిని.

హైద్రాబాద్‌లో జరిగిన మత్స్యకార్మికుల కేంద్రసొసైటి సభలకు, గంగపుత్ర సంఘ మహాసభలకు వచ్చిన వారిలో కొందరికి మా ఇంట్లో భోజనము పెట్టటమే కాకుండా అవసరమైన వారికి డబ్బు సహాయము కూడ చేసినాము కాని వారిని హోటళ్ళకు, బార్లకు తీసుకెళ్ళి జల్సాలు చేసి ఖర్చులు పెట్టించలేదు.

1994 డిసెంబర్ 24వ తేది నాడు నాకు జరిగిన గుండె ఆపరేషన్ సుమారు 5,6 గంటల పాటు సాగిన మేజర్ బైపాస్ సర్జరి గుండెకున్న నాల్గు రక్తనాళములలో మూడు చెడిపోయినవి. వాటిని సరిచేయుటకు ఎడమ కాలు పాదము నుండి తోడవరకు ఆపరేషన్ చేసి తీసిన రక్తనాళములను జోడించి, గుండెకు రక్తం సక్రమముగా ప్రవహించుటకు డాక్టర్లు చేసిన అద్భుతమైన, మఱువలేని కృషి మరియు భగవదనుగ్రహము వలన జీవించియున్నాను. డాక్టరులను "వైద్యో నారాయణో హరి" నారాయణ స్వరూపులన్నారు. శారీరకముగ, మానసికముగ ఆరోగ్యముగ నుండుటకు "కర్రీ, హర్రీ, వర్రీ" లను పాటించుచున్నాను. ఈ మూడు గుండె పోటుకు, అనారోగ్యానికి దారితీస్తాయి. కనుక వీటిని మనము అరికట్టుకోవాలి. తినే ఆహారములో ఉప్పు, క్రొవ్వు, తీపిలను తక్కువగా ఉపయోగించుట, ఎటువంటి పరిస్థితులలోను తొందరపడక, చింతించక, విసుగు చెందక శాంతముగ నుండుట, తగిన వ్యాయామము చేయుట ద్వారా సుఖముగ ఆరోగ్యముగ నుంటే ఆయుష్షు పెరుగును. ఇవియే నా జీవిత విధానములోని ముఖ్య విషయములు. జీవులు బతికున్నంతకాలం నిరంతరం రక్తాన్ని ప్రసరణలో ఉంచే ఒక పంపింగ్ స్టేషనే గుండె.

గుండెకు ఆపరేషన్ జరిగిన హృద్రోగస్తుడని, ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియదు. ఈ స్థితిలో నున్న వృద్ధాప్యంలో ఎవరికైనా కాలక్షేపం, మనశ్శాంతి కోసం ఆత్మీయులు, స్నేహితులు, ఇరుగు పొరుగుతో పాటు కూతుర్లు, కుమారులు, కోడండ్రు, మనమలు, మనమరాళ్ళు అవసరం. ఆడయినా మగయినా ఎవరికైనా జీవితంలో ఓ తోడు అవసరం. అది కేవలం పెండ్లి మాత్రమే కాదు. శారీరకబంధం మాత్రమే కాదు, మానసికమైనది కూడ. ప్రతి వ్యక్తికి జీవితంలో తన ఆలోచనల్ని, మనోభావాల్ని పంచుకుంటూ మంచి చెడుల్ని విచారించే స్నేహితులు ఉన్నంతవరకూ ఎవరు ఒంటరి వారు కారు. ఒంటరితనం బాధకరమైన ఒక శాపం వంటిది. ఏకాంతవాసం, ఒంటరితనంను ఎవరు కోరుకోదగినవి కావు. మానవుడు సంఘజీవి. నలుగరితో కలిసి మెలసి ఉండే సమిష్టి జీవనాన్నే మనిషి కోరుకుంటాడు. కాని జీవితాంతం ఎవరుతోడు రారు. అయినా సాధ్యమైనంత వరకు కలిసియుంటే కలుగును సుఖము, బలము. కాని విచిత్రమేమంటే ఈనాటి ప్రపంచములో హార్దికబంధాలు రాను రాను వ్యాపార, ఆర్థిక సంబంధాలుగా మారిపోతున్నాయి. సమాజములోని ప్రతి అంశాన్ని ఆర్థిక, వ్యాపార కోణంలోంచి చూసే తత్వం బాగా పెరిగిపోతున్నది. అందువలన ఎవరిని నమ్మలేని పరిస్థితిలోనున్నాము.

ఒంటరితనములో ఎపుడైనా కష్టముగా, అలసటగా అనిపిస్తే టి.వి. చూస్తూ సంగీతం, సినిమా

పాటలు వింటాను. చదవడం, రాయడంతో ఒత్తిడి పెరగకుండ చూసుకుంటాను. నా 79వ వయస్సులో శారీరకముగా, మానసికముగా ఎల్లప్పుడూ ఉల్లాసంగా ఉండుటకు ప్రతిదినము తగిన వ్యాయామము ఆసనాలు, ప్రాణాయామం చేస్తూ ఆరోగ్యమును కాపాడుకుంటాను. అయినా 30 ఏళ్ళ వయస్సులో ఉన్న శక్తి 79 ఏళ్ళ వయస్సులో ఉండదు. కాని జీవన విధానం సరిగా ఉంటే చివరిదాక ఆరోగ్యముగ ఉండవచ్చు. ఆరోగ్యమే మహాభాగ్యము.

1988 సంవత్సరములో ఉద్యోగ విరమణ తరువాత నాకు రెండు లక్ష్యాలున్నవి. ఒకటి ఆధ్యాత్మిక చింతన, రెండవది సమాజసేవ.

1. ఆధ్యాత్మిక చింతన: సామాన్యంగా దేశంలోని వివిధ ప్రాంతాలు తిరగాలన్న కోరిక, తీర్థయాత్రాభిలాష అందరికి ఉంటుంది. ముఖ్యంగా హిమాలయ పర్వతాలు పుణ్యక్షేత్రాలకు నిలయం. ఎన్నో పవిత్ర నదీనదాలకు పుట్టినిల్లు. హిందువు అయిన ప్రతివారు ఉత్తరాంచల్ రాష్ట్రంలో ఉన్న బదరినాథ్, కేదార్‌నాథ్ ఆలయములను అవశ్యం సందర్శించాలని కోరుకుంటారు. బద్రినాథ్‌ను సాక్షాత్తు భూమి మీద వెలసిన వైకుంఠం అని అందరి నమ్మకము. ఈ ఆలయములను దర్శించిన వారేకాక వారి తాత ముత్తాతలు కూడ తరిస్తారనే నమ్మకము భక్తులలో ఉంది. అందువలన మే నెల 1981వ సంవత్సరములో ఉత్తర భారతదేశంలోని వివిధ చారిత్రక ప్రదేశాలు, ఆలయాలు, మ్యూజియంలు దర్శించినవి: ఖజరావు, నైనితాల్, కరుణ ప్రయాగ్, బద్రినాథ్(సంవత్సరములో 6 నెలలు మాత్రమే తెరచి యుండును) అలక్‌నంద నది, రుషికేష్, హరిద్వార్(పవిత్రమైన గంగానదిలో పుణ్యస్నానము చేసినాను) లక్ష్మణజూల, డెహరాడూన్, మస్సూరి, చండిగఢ్, జమ్మూ కాశ్మీర్, సిమ్లా, దేశ రాజధాని న్యూ ఢిల్లీ, ఆగ్రా, యమునా నది ఒడ్డున తాజ్‌మహల్, భూపాల్, యిండూర్, ముంబాయి, శ్రీషిరిడి సాయిబాబా. అట్లే డిసెంబర్ 2004వ సంవత్సరములో దక్షిణ భారతదేశంలో దర్శించిన వివిధ పవిత్ర క్షేత్రాలు: మంత్రాలయం, గోకర్ణం, ఉడిపి, శృంగేరి మంఠపము, కావేరి నది ప్రక్కన శ్రీరంగనాథ స్వామి, మైసూరు, గురువయ్యూరు, పంపానది, శబరిమలై శ్రీ అయ్యప్పస్వామి, త్రివేంద్రం (అనంత శ్రీపద్మనాభస్వామి), కన్యాకుమారి, రామేశ్వరం (శ్రీరాముడు ప్రతిష్టించిన రెండు శివలింగార్చనకు ముందు భక్తులు 22 బావులలో చేయవలసిన పవిత్ర స్నానాలు), మధుర(మీనాక్షీదేవి), కంచి కామాక్షి దేవి (విష్ణుకంచి, శివకంచి, బల్లిదర్శనం), తిరుపతి శ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి, యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి, మహానంది, శ్రీశైలం మల్లికార్జునస్వామి, శ్రీకాళహస్తీశ్వరాలయం, నాగార్జునసాగర్, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి ఆలయం(శివక్షేత్రం), విజయవాడ శ్రీ కనకదుర్గ దేవాలయం, భద్రాచలం, బాసరలో శ్రీ సరస్వతి దేవి మొదలగునవి. తమ జీవితకాలంలో ఎప్పుడైనా ఒకసారి పుణ్యక్షేత్రములను దర్శించాలని అందరు అనుకుంటారు. కేదారనాథ్‌లో నీరు తాగిన వారికి, కాశీలో మరణించిన వారికి, శ్రీశైల శిఖర దర్శనం చేసుకున్న వారికి పునర్జన్మ ఉండదని భక్తుల విశ్వాసం.

2. సమాజసేవ-అంకితం: మత్స్యకార్మికుల సమస్యల పరిష్కారమునకు నేను ప్రభుత్వమునకు ప్రార్థన, అభ్యర్థన, నిరసనల ద్వారా రాసిన అనేక మహజర్లు, వినతి పత్రాలు, లెటర్లు, చేసిన సేవ, సాధించిన ఘనకార్యములు నాకు ఎంతో సంతృప్తి కలిగించినవి. ఆ సంతోషమే నేను సంపాదించిన ఐశ్వర్యము, సంపద అనుకున్నాను. నేను చేసిన అన్ని సేవలు, కర్మలు పరమాత్మ స్మరణతో ఆయనకై అర్పితము చేసినాను. అందువలన నా సేవలను గుర్తించి సత్కరించాలని నేను ఎన్నడూ కోరుకోలేదు. పేపర్ల ద్వారా ప్రచారం చేసుకొనలేదు. మనిషి పట్టుదలతో కృషి చేసితే ఏదైన సాధించవచ్చని తెలుసుకున్నాను. సేవ చాలా ప్రధానమైనది. "మానవసేవయే మాధవసేవ, మానవత్వమే దైవత్వము" అన్నారు. దైవాన్ని పొందడానికి సేవ చక్కని మార్గం. సమాజసేవకు మించిన దైవారాధన లేదు. ఈనాడు మనము అనుభవించే రిజర్వేషన్ల ప్రయోజనములు, యితర సౌకర్యములు, మన కుల సమాజం నుండే మనకు లభిస్తున్నాయి. కావున కుల సంఘం ఐక్యతను, శ్రేయస్సును నిర్లక్ష్యం చేయడం కులద్రోహమేకాదు, దైవద్రోహం కూడా. అందుకే పరులకు సేవ చేయువారే సజీవులు, తక్కిన వారంతా జీవచ్ఛవములే అన్నారు స్వామి వివేకానందుడు. మనం నిజాయితిగా, నిస్వార్థంగా ఇతరులకు మేలు కలిగే పనులు చేయుట వలన భగవంతుడు సంతృప్తి చెంది, అనుగ్రహిస్తాడన్నారు. అటువంటి పనులు మనకు బంధవిముక్తిని కూడా కలిగిస్తాయి.

## సంఘప్రచారం- మహాసభలు

శ్రీ బి. బాలయ్య, మాజీ ఎం.ఎల్.ఎ. కామారెడ్డిగారు నిజామాబాద్ జిల్లాలో, ముంబైలో ఇతర గ్రామములలో సంఘప్రచారము చేసి, ప్రజలను సంఘటిత పరచి స్వర్గస్థులైన శ్రీరాంపురం మల్కయ్య, కొత్తూరు మొకదం నచ్చయ్యగార్లు ఇంకా ఇతర సోదరులు కలిసి జిల్లా గంగ పుత్ర సంఘ మొదటి మహాసభను ఆర్మూర్‌లో జరిపినారు. స్వర్గస్థులైన జి. చంద్రకాంత్, శ్రీయుతులు ఎ. కొండయ్య, డి. నర్సింహులు, యస్.శంకర్ గార్లు నేను ఇతరులు కలసి జిల్లాలో ప్రచారం చేసి తాలుకా సంఘములు ఏర్పాటు చేసి, తేది 24-12-1972న నిజామాబాద్‌లో జరిపిన జిల్లా గంగపుత్ర సంఘ రెండవ మహాసభలో నేను అధ్యక్షునిగా ఎన్నికైనాను. పైన పేర్కొనిన సోదరులందరము కలిసి చేసిన సేవలు మీకందరికి తెలుసు. మేమందరము కలసి తేది 13-11-1977 నాడు జరిపిన మూడవ మహాసభలో శ్రీ డి. నారాయణ గారు అధ్యక్షునిగా ఎన్నికైయుండిరి. కాని అతను ఎందుకో అధ్యక్ష బాధ్యతలను సక్రమముగా నిర్వహించుటలేదు. మహాసభలు జరిపి ఇంతవరకు ఎన్నికలు కూడా జరుపలేదు. ఇతను ఆర్యసమాజము ముఖ్యకార్యకర్తగా చురుకుగా బిజిగానుంటూ వచ్చిన జనమును పొమ్మనక తనకు చేతనైన సహాయము చేయుచు వారిని సంతృప్తిపరుచుచున్నందుకు సంతోషము.

హైదరాబాద్ జాంబాగ్‌లో నున్న 'కృష్ణా అండ్ కంపెని" భవనములో స్వర్గస్థులైన సందిరి బాలయ్యగారు పరోపకార, ఉదారభావము, సేవాతత్పరత, శ్రద్ధవలన, ప్రదేశ్ గంగ పుత్రసంఘ సమావేశములు జరుగుచుండెను. స్వర్గస్థులైన యస్.యన్. లక్ష్మయ్య, వెంకట్రామయ్య, యం.యల్.

దేవరాజు, నేను ఇతరులము కలసి తెలంగాణాలోని అన్ని జిల్లాలో తిరిగి, ప్రచారములు చేసి ప్రదేశ్ గంగపుత్ర సంఘంను స్థాపించడమైనది. హైదరాబాద్‌లో నున్న తుల్జాభవనము, రాంకోటిలో నున్న మహారాష్ట్రమండల్ భవనములో మరియు తేది 26-12-1971నాడు హన్మకొండలో మూడు సంవత్సరములకొకసారి పెద్ద మహాసభలు జరిపియుంటిమి. ఆనాటి నుండి నేటి వరకు 36 సంవత్సరముల సుదీర్ఘకాలములో సంఘము ముక్కచెక్కలై 2,3 గ్రూపులుగా మారినందుకు ఒకే సంఘము ఏర్పాటుకు కృషి చేయవలసియున్నది. ఇప్పుడు ప్రజలచే ఎన్నికైన సంఘము లేదు. ఎన్నికైన నాయకులు లేరు. అన్నీ గ్రూపులే. వాటికి గుర్తింపు లేదు.

## కార్యాచరణ నివేదిక 2002-మిశ్రమ స్పందన

రాష్ట్రములో నున్న ప్రదేశ్ గంగపుత్ర సంఘం, తెలంగాణా మత్స్యకార్మికుల కేంద్ర సహకార సొసైటీలో బాధ్యతాయుతమైన పదవులు నిర్వహించి, నిజామాబాద్ జిల్లా గంగపుత్ర సంఘ అధ్యక్షునిగా అనేక పనులు చేసినాను. గూండ్ల, బెస్త కుల ప్రజలు, మత్స్యకార్మికుల మేలు, అభివృద్ధికొరకు ప్రభుత్వముతో సంప్రదించి, పలు మహజర్లు, వినతి పత్రాలు సమర్పించి లెటర్లు రాసి, పోరాడి సాధించిన ఘనకార్యములను 2002-7-20 నాడు రాసిన "కార్యాచరణ రిపోర్టు"లో వివరించినాను. దానిని జిల్లా, కేంద్ర ముఖ్యనాయకులు కొందరికి ఇంతకుముందే పంపినాను. రిపోర్టును చదివినవారు కుల సంఘములో జరుగుచున్న అక్రమ, అవినీతి, నియమ విరుద్ధమైన చర్యలను నిర్మూలించుటకు, తప్పులు చేసినవారికి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి. అప్పుడే అందరు సేవాభావముతో సంఘకార్యములు నియమానుసారముగ నడుపగలరన్నారు. కొందరు తటస్థులుగా నుండి దిన పత్రిక చదివినట్లుగా, రిపోర్టును చదివి, అందులోని విషయములు తమకు సంబంధము కావన్నట్లుగా మౌనము వహించినారు. కులములో జరుగుచున్న మంచి, చెడ్డల ప్రభావము అందరిపై ఉండగలదన్న విషయము గ్రహించి, కుల సభ్యులుగా, మంచిపౌరులుగా తమ నైతిక, ఆధ్యాత్మిక బాధ్యతను విస్మరించుట శ్రేయోభిలాషుల లక్షణము కాదు. అందువలన మరికొందరు కోరినట్లుగా అందులోని విషయములను సవరించి, మార్పులు చేసి, క్లుప్తంగా తిరిగి వ్రాసి ప్రింటు చేసి పంపినాను. ఒక మంచి ఆశయముతో అందరికి అన్ని విషయములు తెలుపాలని వ్రాసిన రిపోర్టు. దానిని శ్రద్ధతో చదివిన వారందరిలో ఆలోచనలు రేకెత్తించి, మంచి చెడ్డలను తెలుసుకొని ప్రశ్నించేలా చేయడం మాత్రమే నా ఉద్దేశ్యం. అందరు కలిసి కృషి చేస్తే సాధించలేనిది లేదని నేను అనుభవ పూర్వకముగ తెలుసుకున్నాను.

## ఆంధ్రప్రదేశ్ గూండ్ల మత్స్యకారుల సంఘం

ఉద్యోగము కొరకు వచ్చి హైదరాబాద్‌లో నివసిస్తున్న నిజామాబాద్, కరీంనగర్ ఇతర జిల్లాల కులస్థులందరు స్వర్గస్థులైన బొగ్గుల పెద్ద గంగారాం, దప్పుసాయన్న, గోక నర్సింహులు, గట్టు నరసింహ, శ్రీయుతులు కొత్తూరు దేవయ్య, వెల్కటూరు నారాయణ గార్లు, నేను ఇతరులము కలసి రాంకోటి, బొగ్గులడ్డలో వారానికొకసారి గంగపుత్ర సంఘ మీటింగులు జరిపి సమస్యలను పరిష్కరించుచుంటిమి.

అంతవరకు మా వద్ద నున్న సంఘనిధులతో ఒక పెద్ద చితరంజి కొని, మిగిలిన పైకమును బాధ్యతగల గూండ్ల సంఘనాయకులకు శ్రీ దేవయ్య గారు ఇచ్చినారు. అందరు చర్చించి సర్వసమ్మతముతో స్వర్గస్థులైన నూనె ఆశయ్య, శ్రీయుతులు జైనపల్లి నర్సయ్య, రాజయ్య, భూమయ్య, కొత్తూరు బాజయ్య, నూనె గంగారాం గార్లు యితరులు కల్సి, "ఆంధ్రప్రదేశ్ గూండ్ల మత్స్యకారుల సంఘం"ను ఏర్పాటు చేసినారు. ఈ సంఘం మొదటి మహాసభను స్వర్గీయులైన మాజీ ముఖ్యమంత్రి టి. అంజయ్య గారితో ప్రారంభింపచేసినాము.

## ప్రదేశ్ గంగపుత్ర సంఘ స్థాపన - రిజిష్టరు

జలము మానవుని ప్రాణము. పంచభూతములలో ఒకటి. నీటిని భగవత్ స్వరూపముగ విశ్వసిస్తూ ఆరాధిస్తున్నారు. భారతదేశములో 1465 కిలోమీటర్ల పొడవైన రెండవనది గోదావరి. దక్షిణ గంగగా పేరుగాంచిన జీవనదియైన పవిత్ర గోదావరినది మహరాష్ట్ర నాసిక త్రయంబకములో గౌతమ మహాఋషి తపస్సు వలన దివినుంచి భువికి గంగమ్మ తల్లి గోదావరిగా దిగిన స్థలము త్రయంబకేశ్వరం. భారతదేశంలో సర్వేశ్వరుడు జోతిర్లింగ రూపమున వెలసిన 12 పుణ్యక్షేత్రాలలో ఇది ఒక శివక్షేత్రం. అక్కడ పుట్టిన గోదావరినది. తెలంగాణ జిల్లాలో ప్రవహించుట వలన ప్రజలు దీనిని గంగామాత, కులదేవతగా భావించుచున్నారు. శివ శంకరుని భార్య పార్వతి దేవి యొక్క స్వరూపమే గంగ. కనుకనే "గంగాదేవి" అని పూజిస్తున్నారు. తమ పిల్లల పేర్లు గంగయ్య, గంగారాం, గంగాధర్, గంగమ్మ, గంగరాజు, గంగ నర్సు, గంగశంకర్ అని పిలుచుచుందురు. అందువలన జాలరులు, దీవరులు ఇంక ఇతర పేర్లు కొందరు సూచించిన పై విషయములను దృష్టిలో ఉంచి,పైన పేర్కొనిన సోదరులందరి కృషి, సమ్మతముతో కుల సంఘమునకు "గంగ పుత్రులు" అనే పేరు నిర్ణయించడమైనది. మూడు కులములు గూండ్ల, బెస్త, బోయలను కలిపి సమాన ప్రాతిపదికన 1956లో "ప్రదేశ్ గంగ పుత్ర సంఘం"ను రిజిష్టరు చేయడమైనది. ఈనాటి కాలములో "బోయ" అనే కులము వారు మత్స్యకారులు కారు. "వాల్మీకి బోయ, బోయ" అనే కులముల పేర్లు వెనుకబడిన కులముల జాబితా గ్రూపు "డి"లో నున్నవి కావున అందరిసమ్మతముతో "బోయ" అనే పదమును సంఘ నియమావళి నుండి తొలగించవలసి యున్నది. రిజిస్ట్రేషన్ రూల్సు నియమము ప్రకారము సంఘమును సక్రమమున నిర్వహించనందుకు విచారము కలుగుచున్నది. ముఠా తగవుల వలన సంఘము స్వార్థ ప్రయోజనములకు సాధనమైనందున ప్రజలకు మేలు జరుగుటలేదు. పేద ప్రజల సంక్షేమము కోసం ప్రభుత్వము నిర్వహిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు సక్రమముగా అమలయ్యేందుకు పటిష్టమైన సంఘాలుండుట ఎంతైన అవసరము.

ప్రతి సంవత్సరము వేసవి కాలములో చేపల వేట ప్రారంభించే ముందు ముడి సరుకులైన వలలు, జలాశయములను పూజించి ఓ "గంగమ్మ తల్లి", ఓ "కట్ట మైసమ్మ" నీ ప్రేమను, కరుణను మాపై ప్రసరింపచేయుమని భక్తి శ్రద్ధలతో ఆరాధనలు చేసి, మా వలల నిండా చేపలనివ్వు అని చెరువులు, ప్రాజక్టులలో వలలు విసిరి ప్రార్థించుచుందరు. ప్రభుత్వము, మత్స్యశాఖ వారు మన కులసంఘమును



మత్స్యం, మత్స్యకార్మికుడు, మత్స్యపరిశ్రమ

ఒక గుర్తింపు సంస్థగ పరిగణించుటకు కృషి చేయుట సంఘీయుల కర్తవ్యము. ప్రదేశ్ గంగ పుత్ర సంఘం ద్వారా "గంగా జ్యోతి" అనే మాసపత్రిక ప్రచురించబడుచుండెను.

ప్రతి సంవత్సరము ఆషాఢ (జులై) మాసములో కలుగుచున్న వ్యాధుల నుండి రక్షించుటకు దుర్గాదేవికి పూజలు చేయుట ఆచారము. మత్స్యకారులు, తమ వృత్తికి ముఖ్యమైన వలను, మామిడి ఆకులు, వేపకొమ్మలు, రంగురంగుల గుడ్డలతో అలంకరించి, ఒక కఱ్ఱ ఆధారముతో గ్రామ కుల పెద్ద ఇంటి వద్ద నిల్పి ఉంచెదరు. గ్రామస్థులు డప్పువాయిద్యాలతో వచ్చి అమ్మవారికిష్టమైన వల గొడుగుకు గంధ, పుష్ప, ధూప, దీప, టెంకాయలు సమర్పించి, గౌరవభావముతో తీసుకొని పోవుదురు. పసుపు, కుంకుమ, వేప కొమ్మలతో అలంకరించిన బోనం కుండలను నెత్తిన పెట్టుకున్న గ్రామ స్త్రీలందరు వలగొడుగు నీడన డప్పు వాయిద్యాలతో పోయి, భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకునుట సాంప్రదాయం. పోతరాజు లేకుండా మహంకాళి జాతర జరగదు.

ఈ సృష్టి ఆయువు 197,19,61,568 సంవత్సరములు. శ్రీ కృష్ణ భగవానుని నిర్యాణంతో ద్వాపరయుగం ముగిసి కలియుగం ఆరంభమైనది. మనము ఇప్పుడు కలికాలంలోనున్నాము. ఈ యుగం ఆయువు 4,32,000 సంవత్సరాలనుండి ఇప్పటి వరకు సుమారు 5,100 సంవత్సరములు గడిచిపోయినాయి. గత మూడు యుగాల్లోలాగ ఈ యుగంలో దానవులు, రాక్షసులు లేరు. కాని రాక్షస గుణాలు అనగా స్వార్థబుద్ధితో మోసాలు, అక్రమాలు, హత్యలు, దోపిడీలు చేస్తూ ఇతరులను పీడిస్తూ సుఖప్రదమైన, విలాసవంతమైన జీవనం కోసం "రాంనాం జపన పరాయి మాల్ అప్నా" అంటూ ఏమైనా చేసేవారు ఎక్కువైపోతున్నారు. అందువలన దీనిని కలహయుగమన్నారు. ఈ కలికాలములో ప్రజలలో భయము, భక్తి, గౌరవము, దైవధ్యానము, విశ్వాసములు పెరుగుట వలన మన సోదరులు "గంగమ్మ" గుడులు ఇతరులు వేరు వేరు దేవాలయాలు నిర్మించి శాంతి సుఖ సౌభాగ్యములు కలిగించవలెనని వేడుకొనుచున్నారు. దేవుళ్ళు, గుళ్ళు ముందు పూజ, అర్చనలు చేసే భక్తుల సంఖ్య మునుపెన్నడూ లేనంతగా పెరుగుచున్నది. భగవంతుడు సర్వంతర్యామి, సర్వత్రా వ్యాపించి ఉన్నా దేవాలయాల్లో ప్రత్యేకంగా విరాజిల్లుతున్నాడని శ్రీరామకృష్ణ పరమహంస వివరించారు.

భారత సమాజములో వధూవరుల కులములు వేరు వేరైనా, ఇంటి మారు పేరు గోత్రం ఒకటైనా వారి మధ్య వివాహములు జరుపుట జనసమ్మతము కాని నేరం. తెలంగాణా ప్రాంతములో గూండ్ల, బెస్త రెండు వేరు, వేరు సమ ప్రాధాన్యంగల కులములున్నవి. వీటికి ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నది. ఈ రెండు ఒకే కులము, అందరూ ఒక్కటే అనే భావనతో అందరి సమ్మతము, అంగీకారముతో పెండ్లిండ్లు జరుగుచున్నందుకు సంతోషించవలసిన విషయము. కులము అనేది సామాజిక అంశం. సృష్టిలో ఒకటి ఎక్కువ కులమని ఇంకొకటి తక్కువని లేవు. కాని మనుష్యుల మనసులలో వారు చేసే కార్యములలో, మాటలలోనే ఉన్నవి. చిన్న చూపుతో, ఒకరిని మరొకరు కించపర్చుకునే భేదభావముతో విచారించుట నియమమును ఉల్లంఘించుట యగును. అట్లు తప్పులు చేయుచున్న వారిని శిక్షించుట వలననే గంగపుత్ర

సంఘ నియమముపై భయము, గౌరవము కలుగును. ఈ రెండు కులముల ప్రజలందరు ఆత్మదృష్టితో గాని, శరీర దృష్టితోగాని సమానసమనే భావనతో ఒకరికొకరు గౌరవించుకోవాలి. అందరు సమాజపరంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అజ్ఞానమనే నిద్రనుండి మేల్కొని తన నిజతత్వమును తెలుసుకున్నప్పుడే ఆనందము. ఐకమత్యముతో కలిసియుండగలము.

కాశీలోని గంగామందిర పూజారులను గంగపుత్రులందురు.

## కులవృత్తి కూడు పెట్టదు.

అవసరమైన సమయములో వర్షాలు కురవక, ఇతర సమయములో కుండపోత వర్షాలు కురిసి, కట్టలుతెగి, చేపలు వరదలలో కొట్టుకపోవడం వల్ల మత్స్యవృత్తి రుతుపవనాలతో జూదంలా మారింది. "వర్షం రాకడ ప్రాణం పోకడ" తెలియనట్లు వర్షం ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి వల్ల వ్యవసాయంతో పాటు మత్స్య పరిశ్రమాభివృద్ధి దెబ్బ తింటుంది. జలము (గంగ)కు అతి సమీపముగ నుండి, ఎల్లప్పుడూ జలమునందే మునిగి తేలుతూ, నీటిలో అతి వేగముగ పరుగిడుచున్న అపారచేపల సంపదను, జలపుష్పములను బయుటకు తీసి వాటిపైన ఆధారపడి జీవిస్తున్న కష్టజీవులే మత్స్యకార్మికులగు గూండ్ల, బెస్తలు, ఇతరులు. వీరికి జల సంపదకు విడదీయరాని అవినాభావ సంబంధమున్నది. చేపలవేట ఎంత ప్రాచీనమైనదో, దానిపై ఆధారపడి జీవించేవారి బతుకులు కూడ అంతే వెనుకబడియున్నవి. కులవృత్తిపై ఆధారపడి జీవించే ప్రజల జీవితాలు దుర్భరంగా మారాయి. చేపల వేట కొన్ని మాసములలోనే కాని సంవత్సరము పొడుగున జరుగదు. వారి స్వల్పమైన ఆదాయం కూడ వేట చేసి తెచ్చిన చేపల పైననే ఉంటుంది. అందువలన " మత్స్య ఆధారిత పరిశ్రమలను, ఇతర ఫ్యాక్టరీలను గ్రామాల్లో పెద్ద సంఖ్యలో స్థాపించి, మత్స్యకారులకు, గ్రామీణ ప్రజలకు ఏడాది పొడుపునా ఉపాధి కల్పించాలి. ప్రభుత్వము ఇప్పుడు అమలు చేస్తున్న వంద రోజుల ఉపాధి హామి కార్యక్రమం" సరిపోదు.

కులవృత్తిపై ఆధారపడి బతుకుతున్న నిరక్షరాస్యులైన మత్స్యకారులకు కనీసభద్రత, వృత్తిపరమైన ప్రోత్సాహకాలు కల్పించడములో ప్రభుత్వం విఫలమైనది. మత్స్యకార్మికులకు అవసరమైన రుణాలు పావుల వడ్డీతో బ్యాంకులు, ప్రభుత్వ సంస్థల ద్వారా సులభ పద్ధతిలో అందించాలి. అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి లాగ కాకుండా పట్టిన చేపలకు గిట్టుబాటు ధర లభించే వీలుండాలి. దళారులు లేని మార్కెట్లు ఏర్పాటు చేయాలి. నాణ్యమైన చేప విత్తనాలు, వాటికి కావల్సిన ఆహారము, క్రిమి సంహరణ మందులు సకాలంలో సప్లైచేయుటకు ఏర్పాట్లు చేయాలి. ఇప్పుడిస్తున్న సబ్సిడీలు 2-3 రెట్లు పెంచాలి. ఆధునిక మత్స్యసాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందించాలి. అందుకు అవసరమైన మత్స్య విస్తరణ విభాగాన్ని ఏర్పాటు చేయాలి. అది సమర్థంగా పనిచేసేటట్లు చూడాలి.

నూటికి నూరు శాతం మత్స్య వృత్తిపై జీవించడం అంటే అది వెనుకబాటుతనానికి నిదర్శనం. కులవృత్తులు అందరికి చేతినిండా పని కల్పించడం లేదు. కష్టం ఎక్కువ ఫలితం తక్కువ. అందుకే

కొందరు ఇతర వృత్తులలోకి పోయి కూలిపని, ఇతరపనులు చేయుచున్నారు. మరికొందరు ఇతర ప్రాంతములకు, దూరదేశములకు వలస వెళ్ళి పొట్ట నింపుకుంటున్నారు. కులవృత్తి కూడు పెట్టదు, విడిచి పెట్టుదామంటే మనసొప్పదు. ఏమి చేయాలో తెలియని అయోమయ స్థితిలో నున్నారు. దీనికి ప్రభుత్వ విధానములే కారణం. ఇతర లాభదాయకమైన పనులు చేయుటకు ఆలోచించవలెను. వ్యవసాయంతో పాటు కులవృత్తుల అభివృద్ధికి సమగ్రమైన చర్యలు చేస్తామని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలలో గొప్పగా చాటినారు. కాని 60 సంవత్సరములు గడిచినా, వారు చేసిన మేలు ఏమి లేదు.

## మత్స్యకార్మికుల సంక్షేమ నిధి - సమగ్ర మత్స్యచట్టం

వ్యవసాయం తరువాత అత్యధిక శాతం జనాభాకు ఉపాధి అవకాశములు కల్పిస్తున్నది మత్స్యపరిశ్రమ మాత్రమేనని గుర్తించాలి. లక్షలాది మత్స్యకారులు మత్స్యపరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. మత్స్యపరిశ్రమకు కావలసిన నేల, నీరు, చెరువులు, ప్రాజెక్టులు వంటి సహజ జలవనరులు రోజు రోజుకు క్షీణించి పోతున్నవి. సునామి, అతివృష్టి, అనావృష్టి, వానలు, వరదలు, కరువు కాటకములు వలన నష్టపోతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మత్స్య వృత్తిలో సంక్షోభము వలన మత్స్య సంపద కుంటుపడే ప్రమాదం ఉన్నది. చెరువులు స్థిరమైనవి. అందులోని నీరు పరిమితమైనవి. కాని మత్స్యకార్మికుల జనాభా రోజు రోజుకు పెరుగుతుంది. ఈ పరిస్థితులలో వారి ఆదాయము పెంచుటకు తక్కువ నీటిలో ఎక్కువ చేపల ఉత్పాదకత పెంచడం చాలా అవసరము. ఇందుకోసం సులభమైన, శాస్త్ర సాంకేతికమైన మార్గాలను నిరక్షరాస్యులైన మత్స్యకార్మికుల అందుబాటులోకి తెచ్చి, వారి అభివృద్ధికి ప్రభుత్వం, మత్స్యశాఖ వారు తగిన శ్రద్ధ చూపాలి. మత్స్యవృత్తిలో మహిళలు కూడ పనిచేస్తున్నారు. వారి రక్షణకు సరియైన చర్యలు తీసుకోవాలి. వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలి.

రాష్ట్రంలో సుమారు 40వేల చెరువులు, 35 వేల కుంటలున్నవి. వాటి అభివృద్ధికి కావలసిన కృషి జరుగుట లేదు. చెరువులు, జలాశయములను చేపలవేటకు కౌలుపై ఇచ్చే పద్ధతి నైజాం రాజు, రాచరిక కాలమునుండి కొనసాగుచున్నది. నాటికి నేటికి వారి జీవితాలలో ఏమి మార్పులేదు. అందువలన అనవసర చట్టాలను, రూల్సును గుర్తించి రద్దు చేయాలి. ప్రజల చేత ఎన్నికైన ప్రజాస్వామ్య సంక్షేమ రాజ్యంవచ్చి 60 సంవత్సరములు గడిచిన మత్స్యకారుల తలరాతలు మార్చే ప్రభుత్వం, నాయకులు లేరు. మత్స్యవృత్తి, కౌలు దారుల హక్కుల పరిరక్షణకు సమగ్ర మత్స్య చట్టం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి చేయవలసి యున్నది. నూతన మత్స్య విధానాన్ని రూపొందించే ముందు మత్స్యకార్మికులను సంప్రదించాలి. మత్స్య పరిశ్రమను వ్యవసాయాను బంధంగా కాక ప్రత్యేక మత్స్యవిభాగంగా ఏర్పాటు చేయాలి.

రాష్ట్రానికి 974 కిలోమీటర్ల కోస్తా తీరం ఉంది. సముద్రములో 33 వేల చదరపు మైళ్ళ వరకు చేపలు పట్టుకోవచ్చు. ప్రస్తుతం ఏటా సుమారు 10 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి అవుతుండగా వీటిలో సముద్ర

చేపల వాటా కేవలం 29 శాతమే. ప్రతి సంవత్సరము మత్స్యపరిశ్రమ ద్వారా ప్రభుత్వమునకు కోట్ల రుపాయల ఆదాయం కలుగుచున్నది. ఇది మత్స్యకార్మికుల నుండి వసూలు చేసిన లైసన్సు, కౌలు పైకము. పచ్చి చేపలపై అమ్మకపు పన్ను లేదు. కాని ఎండిన చేపలపై కొంత శాతం అమ్మకపు పన్ను విధించినారు. మత్స్యశాఖకు కేటాయించిన నిధుల్లో అత్యధిక భాగం జీతభత్యాలకే ఖర్చుఅవుతున్నాయి. అందువలన బడ్జెట్ కేటాయింపులు ఇంకా పెంచాలి. రాష్ట్రం నుంచి ఏటా విదేశాలకు సుమారు ఐదు వేల కోట్ల రుపాయల విలువ చేసే చేపలు, రొయ్యలు ఎగుమతి అవుతున్నాయి. దీనిద్వారా విదేశీ మారక ద్రవ్యం లభిస్తోంది. మత్స్యకారులు బానిసలుకారు. పన్నులు చెల్లిస్తున్న పౌరులే అనే వాస్తవాన్ని గుర్తించి కోట్ల రుపాయల ఆదాయం నుండి 50 శాతం మత్స్యకార్మికుల సంక్షేమనిధికి కేటాయించి, వారి సామాజిక, ఆర్థికాభివృద్ధికి వినియోగించుటకు సవివరమైన పథకములు, ప్రతిపాదనలు పంపుమని మత్స్యశాఖ కమిషనర్ గారికి ప్రభుత్వము తేది 21-10-1970నాడు రాసిన లెటరు దీనితో జతపరిచినాను. ఈ విషయంపై అందరు విస్తృతమైన చర్చలు జరపాలి.

అమాయకులైన మత్స్యకార్మికులందరికి మెరుగైన విద్య, వైద్య సేవలు అందేలా ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వమును కోరవలసి యున్నది.

## చదువు, విద్యా, విజ్ఞానముల ప్రాముఖ్యత

ఈనాటి పోటీ ప్రపంచములో కలుగుచున్న అనేక కష్టనష్టములను ఎదుర్కొనుటకు అందరు విద్యనేర్చుకొనవలెను. గడచిన మూడు యుగముల కన్నా నేటి కలియుగములో యుక్తాయుక్త విచక్షణం, జ్ఞానాన్ని సంపాదించు కోవడాకినికి చదువు, సంస్కృతులు ప్రతి ఒక్కరికి అవసరము. విద్యరాని వారు వింత పశువు అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పశువులుగా, మృగాలుగా చేయక విద్యాబుద్ధులు నేర్పి, విజ్ఞానవంతులుగా చేయుట అందరి కర్తవ్యం. విద్యవలన వివేకం, వివేకం వలన వినయం కలుగుతుంది. అణుకువ, వినయం కలిగియున్న మనిషికి సమాజములో వెయ్యిరెట్లు విలువ, గౌరవం పెరుగుతుందన్నారు. కావున తమ పిల్లలకు పాలు పోస్తారో, నీరు ఇస్తారో ఆలోచించి, వారిని శారీరకముగా ఆరోగ్యవంతులుగా, మానసికముగా వివేకవంతులుగా చేయవలసిన బాధ్యతను గుర్తించవలెను. చదువు, విద్యవలన తెలివితేటలు పెరుగుతాయి. లోకజ్ఞానము కలుగుతంది. మంచిభవిష్యత్తు ఉండగలదు. విద్య రెండు రకములు. ఒకటి ఎడ్యుకేషన్, రెండవది ఎద్యుకేర్. పుస్తకములు చదివి నేర్చుకునేది ఎడ్యుకేషన్. ఇది పొట్టకూటికి తోడ్పడును. ప్రపంచములో బతకడం నేర్పుతుంది. రెండవది స్వశక్తితో సాధనచేసి, హృదయములో నున్న మానవతావిలువలను బయటకు తీయువిద్యనే ఎద్యుకేర్. ఇది బతుకంటే ఏమిటో తెలుపుతుంది. అందువలన లౌకిక విద్యతో బాటు ఆధ్యాత్మిక విద్య కూడ నేర్చుకోవాలి. అప్పుడే మనము జీవితంలో తగిన సార్థకత పొందుతాము.

మన కుల ప్రజలలో ఎన్నో సమస్యలున్నవి. నిరక్షరాస్యత, నిరుద్యోగం, అనారోగ్యం-మద్యపానం, ధూమపానం, జూదం వంటి వ్యసనాలు, అనేక మూఢాచారములు, దురాచారములు మొదలగునవి.

వీటన్నిటిని నిర్మూలించి కులమునకు ఉన్నత స్థానం కల్పించుటయే కాక వీటి నివారణ వలన మిగిలిన పైకమును పిల్లల చదువుకు సద్వినియోగం చేసుకోవచ్చును. విద్యలో అభివృద్ధి చెందినప్పుడే సాంఘికముగ, ఆర్థికముగ, రాజకీయముగ అన్ని రంగములలో ముందంజ వేయగలము. ఏ కుల కీర్తిప్రతిష్టలైన, ఆ కులంలో చదువుకున్న యువతీయువకులపైన ఆధారపడి యుంటుంది. దీనికి కొత్త ఆలోచనలున్న యువతరం అవసరం. చదువు, విద్యకు, జ్ఞానానికి మించిన పవిత్రమైన వస్తువు ఈ లోకంలో మరొకటి లేదు. జ్ఞానం వల్లనే మానవుడు మహనీయుడవుతున్నాడు. మనుష్యులు ఉన్నతులుగా సమాజములో నిలబడుతున్నారు.

చదువుకొని విద్యావంతులై నిరుద్యోగులుగా నున్నవారిని చూసి ఇతరులు తమ పిల్లలను స్కూల్‌కు పంపుటకు బదులు, కులవృత్తిగాని, ఇంకేదైనా వృత్తులు గాని నేర్చుకొని జీవితమునకు అవసరమైన కూడు, గుడ్డ, ఇల్లు, విద్యా, వైద్యము మొదలగునవి సమకూర్చు పనులే మేలనుకునుచున్నారు. కాని చదువలన్ని కేవలం పొట్ట కూటి విద్యలే అనుకుంటే విద్య యొక్క పరమార్థాన్ని విస్మరించిన వారమవుతాము. ఈ విజ్ఞాన యుగంలో పాత పద్ధతులు, మూఢనమ్మకాలకు అలవాటు పడిన కులసోదరులు తెలుసుకోవలసినదేమనగా ప్రభుత్వము ఇప్పుడు అందరికి ఉపాధి కలిగించుటకు "జాతీయ ఉపాధి హామీ చట్టము" ను అమలు చేయుచున్నది. ఇంకా అనేక సదుపాయములు, కుల రిజర్వేషన్ సౌకర్యములు కల్పించినది. వాటిని సకాలములో వినియోగించుకొని అన్ని రంగములలో ముందుకు సాగుటకు ప్రయత్నించవలెను. విద్యావిజ్ఞానము ద్వారా శ్రద్ధతో ఏ పని చేసినా అది సఫలమవుతుంది. మనలో నున్న వెనుకబాటు తనము, నిరక్షరాస్యతను నిర్మూలించుటకు విద్యార్జనయే ముఖ్యమని గ్రహించవలెను.

చదువుకుంటున్న మత్స్యకార్మికుల పిల్లందరిని ప్రభుత్వ హాస్టల్లలో తప్పకుండా చేర్చుకొనవలెనని ప్రభుత్వము తేది 21-7-1972నాడు జారీ చేసిన ఆర్డర్లను దీనితో జతపరిచినాను. అందరు పిల్లలను చదివిస్తూ హాస్టల్ సౌకర్యములను సద్వినియోగము చేసుకొనవలెను.

## ఊరేగింపు, నిరాహార దీక్ష - 1966

అసెంబ్లీ సమావేశములు జరుగుచున్నప్పుడు 1966వ సంవత్సరములోనే నిరాహార దీక్ష చేసి, సంఘనాయకులు, కులజనులు పెద్ద ఊరేగింపుగ వెళ్ళి, ముఖ్యమంత్రి గారిని కలిసి, గిరిజనుల జాబితములో చేర్చుట లేదా చాలా వెనుకబడిన అర్హత గల కులముల జాబితాలో చేర్చి యస్.టి. మరియు యస్.సి. వారికి గల సౌకర్యమలను కలుగచేయవలెనని వినతి పత్రము ఇచ్చియుంటిమి. స్వర్గీయులైన శాంరావుగారు, శ్రీ ఎ.యల్.మల్లయ్య గారు, నేను ఇతరులము కలిసి అధికారులతో చర్చలు జరిపియుంటిమి. ఆనాడే శాసనసభలో చర్చించి, మంత్రి వర్గము ఆమోదించి, మత్స్యకారులను యస్.టి.జాబితములో చేర్చవలసినదిగా కేంద్రప్రభుత్వమునకు తేది 20-11-1967నాడు సిఫార్సు చేసినారు.

వీటన్నిటిని నిర్మూలించి కులమునకు ఉన్నత స్థానం కల్పించుటయే కాక వీటి నివారణ వలన మిగిలిన పైకమును పిల్లల చదువుకు సద్వినియోగం చేసుకోవచ్చును. విద్యలో అభివృద్ధి చెందినప్పుడే సాంఘికముగ, ఆర్థికముగ, రాజకీయముగ అన్ని రంగములలో ముందంజ వేయగలము. ఏ కుల కీర్తిప్రతిష్ఠలైన, ఆ కులంలో చదువుకున్న యువతీయువకులపైన ఆధారపడి యుంటుంది. దీనికి కొత్త ఆలోచనలున్న యువతరం అవసరం. చదువు, విద్యకు, జ్ఞానానికి మించిన పవిత్రమైన వస్తువు ఈ లోకంలో మరొకటి లేదు. జ్ఞానం వల్లనే మానవుడు మహనీయుడవుతున్నాడు. మనుష్యలు ఉన్నతులుగా సమాజములో నిలబడుతున్నారు.

చదువుకొని విద్యావంతులై నిరుద్యోగులుగా నున్నవారిని చూసి ఇతరులు తమ పిల్లలను స్కూల్‌కు పంపుటకు బదులు, కులవృత్తిగాని, ఇంకేదైనా వృత్తులు గాని నేర్చుకొని జీవితమునకు అవసరమైన కూడు, గుడ్డ, ఇల్లు, విద్యా, వైద్యము మొదలగునవి సమకూర్చు పనులే మేలనుకునుచున్నారు. కాని చదువలన్ని కేవలం పొట్ట కూటి విద్యలే అనుకుంటే విద్య యొక్క పరమార్థాన్ని విస్మరించిన వారమవుతాము. ఈ విజ్ఞాన యుగంలో పాత పద్ధతులు, మూఢనమ్మకాలకు అలవాటు పడిన కులసోదరులు తెలుసుకోవలసినదేమనగా ప్రభుత్వము ఇప్పుడు అందరికి ఉపాధి కలిగించుటకు "జాతీయ ఉపాధి హామీ చట్టము" ను అమలు చేయుచున్నది. ఇంకా అనేక సదుపాయములు, కుల రిజర్వేషన్ సౌకర్యములు కల్పించినది. వాటిని సకాలములో వినియోగించుకొని అన్ని రంగములలో ముందుకు సాగుటకు ప్రయత్నించవలెను. విద్యావిజ్ఞానము ద్వారా శ్రద్ధతో ఏ పని చేసినా అది సఫలమవుతుంది. మనలో నున్న వెనుకబాటు తనము, నిరక్షరాస్యతను నిర్మూలించుటకు విద్యార్జనయే ముఖ్యమని గ్రహించవలెను.

చదువుకుంటున్న మత్స్యకార్మికుల పిల్లందరిని ప్రభుత్వ హాస్టల్లలో తప్పకుండా చేర్చుకొనవలెనని ప్రభుత్వము తేది 21-7-1972నాడు జారీ చేసిన ఆర్డర్లను దీనితో జతపరిచినాను. అందరు పిల్లలను చదివిస్తూ హాస్టల్ సౌకర్యములను సద్వినియోగము చేసుకొనవలెను.

## ఊరేగింపు, నిరాహార దీక్ష - 1966

అసెంబ్లీ సమావేశములు జరుగుచున్నప్పుడు 1966వ సంవత్సరములోనే నిరాహార దీక్ష చేసి, సంఘనాయకులు, కులజనులు పెద్ద ఊరేగింపుగ వెళ్ళి, ముఖ్యమంత్రి గారిని కలిసి, గిరిజనుల జాబితములో చేర్చుట లేదా చాలా వెనుకబడిన అర్హత గల కులముల జాబితాలో చేర్చి యస్.టి. మరియు యస్.సి. వారికి గల సౌకర్యమలను కలుగచేయవలెనని వినతి పత్రము ఇచ్చియుంటిమి. స్వర్గీయులైన శాంరావుగారు, శ్రీ ఎ.యల్.మల్లయ్య గారు, నేను ఇతరులము కలిసి అధికారులతో చర్చలు జరిపియుంటిమి. ఆనాడే శాసనసభలో చర్చించి, మంత్రి వర్గము ఆమోదించి, మత్స్యకారులను యస్.టి.జాబితములో చేర్చవలసినదిగా కేంద్రప్రభుత్వమునకు తేది 20-11-1967నాడు సిఫార్సు చేసినారు.

# గంగపుత్రులను వెనుకబడిన కులము (బి.సి.)ల గ్రూపు "ఎ"లో చేర్చుట

ప్రదేశ్ గంగ పుత్ర సంఘం ప్రధాన కార్యదర్శి స్వర్గస్థులై యం.యల్. దేవరాజుగారు, నేను కార్యదర్శిగా ఆనాటి బి.సి. కమీషన్‌గారు ఇచ్చిన ప్రశ్నావళికి సమాధానములు తెలుపుతూ తేది 20-7-1968 నాడు వినతి పత్రము ఇచ్చియుంటిమి. తరువాత తెలంగాణా మత్స్యకార్మికుల కేంద్ర, సహకార సొసైటి (టి.ఎఫ్.సి.సి.ఎస్.) వైస్ ఛైర్మన్ గా నేను, స్వర్గస్థులైన అంబటి బాబయ్యగారు, శ్రీ ఎ.యల్. మల్లయ్యగార్లు బోర్డు సభ్యులు ఇంకా ఇతరులు అనంత రామన్ బి.సి. కమీషన్ గారిని, నా నాయకత్వములో కలిసి, చర్చించి వినతి పత్రమును తేది 21-3-1970 నాడు, ఇంకా అంతకు ముందు కూడ ఇచ్చియుంటిమి. స్వర్గీయులైన పి.లక్ష్మణ్‌రావు మాజి యం.యల్.ఏ. గారు కమీషన్ సభ్యులు గా నుండిరి. మేము కోరినట్లుగా బి.సి. కమీషన్ గారు తమ రిపోర్టులో గూండ్ల, బెస్త, ఇతర మత్స్యకార్మికులను గ్రూపు "ఎ" క్రమ సంఖ్య ఒక్కటిలో "ఆదిమజాతులు, విముక్తజాతులు, సంచార, అర్ధసంచార తెగలు" లో చేర్చడమైనది. ఈ కులముల వారికి 1970వ సంవత్సరము నుండి ఏడు శాతం రిజర్వేషనుల సౌకర్యములు కలిగినవి. కాని మన పిల్లలకు ఉచిత విద్యా, ఫీజులు, స్కాలర్ షిప్పులు, ఉన్నత విద్యలో సీట్లు, హాస్టల్ వసతులు, ఉద్యోగములు, ఇళ్ళ స్థలముల సౌకర్యములను అందరు సక్రమముగా వినియోగించుకోలేదు. విద్యా, ఉద్యోగములలో రిజర్వేషనుల మాదిరిగానే రాజకీయ పదవులు అనగా నామినేటెడ్ పదవులేకాక యం.యల్.ఎ, యం.పీలు, మంత్రుల రిజర్వేషన్ సౌకర్యములను కూడ వాడుకొనలేదు. ఇప్పుడు జరగనున్న జనరల్ మరియు పంచాయత్ ఎన్నికలలో మన కుల సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని రాజకీయముగా ముందుకు రాగలరని ఆశిద్దాం. బి.సి.ల ఎ.బి.సి.డి. వర్గీకరణ సూత్రాన్ని లేదా రొటేషన్ పద్ధతిని సక్రమముగా అమలు చేయుటకు అందరు ప్రయత్నం చేవలసియున్నది. ఇప్పటి వరకు ఉన్నతకుటుంబమువారు, ప్రత్యేకంగా పైకెదిగిన కుటుంబాలవారే, పేద నిరక్షరాస్య కుటుంబాలకన్నా చాలా మేలు సాధించాయి.

రాష్ట్ర ప్రభుత్వము జారీ చేసిన జీవోలో, వెనుకబడిన కులముల ఇంగ్లిష్ జాబితము (లిస్ట్)లో గూండ్ల కులము పేరున్నది. కాని ప్రభుత్వము జారీ చేసిన అదే జీవోలో, వెనుకబడిన కులముల తెలుగు జాబితములో గూండ్ల కులమునకు బదులుగా గాండ్ల, లేదా గౌండ్ల అని తప్పుగ వ్రాసి యున్నది. అందువలన మండల్ ఆఫీసులలో యం.ఆర్.వో / తహశీలు దారు గారు గూండ్ల కులము పేరు జాబితములో లేదని గూండ్ల కుల సర్టిఫికెటు ఇచ్చుటకు నిరాకరించినారు. గంగపుత్రపేరుతో కుల సర్టిఫికెటు ఇస్తున్నారు. ఇంగ్లిషులో నున్న కులముల జాబితమును చూసి గూండ్ల కులముపేరుతోనే సర్టిఫికెట్ ఇవ్వవలెను లేదా గూండ్లకులము లేదని వ్రాసి సమాధానము ఇవ్వవలెనని మండల్ అధికారులపై ఒత్తిడి చేసినాము. అయినా తెలుగులో నున్న కులముల జాబితములో ప్రభుత్వముతోనే మార్పు చేపించుట మంచిదనే ఉద్దేశముతో సాంఘిక సంక్షేమ, వెనుకబడిన కులముల మంత్రిగారికి మరియు డైరెక్టరు గార్కి లెటరు వ్రాసినాను. ఏ మండల్ ఆఫీసువారైన గూండ్ల కులము పేరుతో సర్టిఫికెటు ఇవ్వకుంటే

ప్రభుత్వమునకు లెటర్లు రాయవలెను.

ముదిరాజు (తెనుగు) కుల సోదరుల వృత్తి పండ్లు, ఫలాల వ్యాపారం, వ్యవసాయం చేయుటం కాని వారిలో కొందరు బతుకు తెరువు కోసం చేపల వేటను ఇప్పుడు వృత్తిగా స్వీకరించినారు. వీరేకాదు జల క్షత్రీయులు (కహర్లు), హరిజన గిరిజనులు యితర కులమువారు కూడ చేపలు వేటచేయుచు జీవించుచున్నారు. వీరందరు మత్స్యకారులు కారు. వేరు వేరు కులాలుగా గుర్తింపు పొంది సాంఘికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయంగా ఎంతో అభివృద్ధి చెందినా వీరందరిని నిరక్షరాస్యులు, అమాయకులైన నిజమైన మత్స్యకారులగు గూండ్ల, బెస్త, అగ్నికుల క్షత్రీయులతో సమానముగా భావించి వెనుకబడిన కులాల జాబితా గ్రూపు 'డి' నుంచి తీసి గ్రూపు 'ఎ' లోకి మాత్రమే మార్చాలని గౌ.ముఖ్యమంత్రిగారికి వినతి పత్రం సమర్పించినారు. ఇది సహేతుకమైనది కాదు.

## క్రిమిలేయరు నిబంధనలు

బి.సి. కమీషన్ ఛైర్మన్ జస్టిస్ కె.యస్. పుటుస్వామి గారిని కలిసి 1994 జనవరిలో వినతి పత్రము ఇచ్చి, వెనుకబడిన కులములకు రిజర్వేషన్ సౌకర్యములు అందకుండా చేయుటకు క్రిమి లేయర్ (సంపన్న కుటుంబములకు) నిబంధనలు ఇప్పుడే అమలు చేయవద్దని కోరియుంటిమి. కాని ఇప్పుడు ఏడాదికి ఆదాయము 4 లక్షల రుపాయలు దాటిన వెనుకబడిన కులముల వారికి విద్యా, ఉద్యోగములలో రిజర్వేషన్ సౌకర్యములుండవని ప్రభుత్వము నిర్ణయించినది. దీనిని తొలగించుటకు అందరు కృషిచేయుట అవసరము. సమాజములో కుల వివక్ష, సామాజిక అసమానతలు తొలగి పోయేంతవరకు రిజర్వేషన్ల అమలులో క్రీమీ లేయర్ విధానంను వ్యతిరేకించవలసియున్నది.

## ఇండ్లస్థలములు ఇచ్చుట

సాంఘిక సంక్షేమ పథకము ద్వారా ఇండ్లు లేని వెనుకబడిన పేదకులము వారికి ప్రభుత్వము ఇండ్ల స్థలములు ఇస్తున్నది. ఇండ్లు లేక గుడిసెలలో ఎందరో బీద మత్స్యకార్మికులు జీవిస్తున్నారు. డైరెక్టరు / కమీషన్ మత్స్యశాఖ గారిని నిరుపేదలైన మత్స్యకారులకు ఇండ్ల స్థలముల సౌకర్యము కలుగునట్లు తగు చర్యలు తీసుకునవలెనని కోరియుంటిని. అందువలన సాంఘిక సంక్షేమ ఆఫీసర్లను కలసి మత్స్యకార్మికులకు ఇండ్ల సౌకర్యములు కలుగునట్లు ప్రయత్నము చేయవలెనని జిల్లా మత్స్యశాఖ అధికారి గారి తేది 13-8-1974 నాడు రాసిన లెటరును దీనితో జతపరిచినాను.

## గంగపుత్రలను గిరిజనుల (యస్.టి.) జాబితములో చేర్చుటకు సిఫారసు - శాసనము

ఇచ్చిన వినతి పత్రముపై బెస్త, గంగపుత్రలను యస్.టి.లో చేర్చుటకు అనుమతి ఇచ్చియుండిరి. డైరక్టరు గిరిజనుల సంక్షేమ ఆఫీసు అధికారులను కలిసి, వారు కోరినట్లుగ గూండ్ల కులము తరఫున నేను, బెస్తకులము వైపు నుండి కీ.శే. రావులపల్లి నర్సయ్యగారు, ప్రశ్నావళికి ప్రమాణపూర్వకముగ మత్స్యకార్మికుల స్థితిగతులను, ఆచారవ్యవహారములను, వినోద విలాసములను, ఆహార విహారములను వివరిస్తూ రెండు వేరు వేరు వినతి పత్రములను వ్రాసి, సంతకములు చేసి ఇచ్చియుంటిమి. వారు సెక్రటరీయేట్‌కు తేది 11-6-1970నాడు లెటరు వ్రాసియుండిరి. సచివాలయము అధికారులకు కలిగిన సందేహములను తొలగించుటకు గూండ్ల కులమువారు, కొన్ని ప్రత్యేకమైన జిల్లాలో, జంటనగరములలో నున్నారు. వారిది ప్రత్యేకమైన కులము. వారు కూడ గంగపుత్రనామముతోనే పిలువబడుచున్నారు. కావున గూండ్లకులమును ప్రత్యేకముగానే చూపుతూ యస్.టి.లో చేర్చుటకు లెటరు వ్రాయవలెనని తేది 12-6-1970నాడు కోరియుంటిని. నేను తెలంగాణా మత్స్యకార్మికుల కేంద్ర సహకార సొసైటి వైస్ చైర్మన్ పదవిలో అన్ని విధముల వివరించి గూండ్ల, బెస్త కులములనే కాకుండ, ఇతర వేరేవేరే కులముల పేరులతో పిలువబడుచున్న మత్స్యకార్మికులందరిని గిరిజనుల యస్.టి.జాబితములో చేర్చుటకు ఒప్పించి కేంద్ర సంక్షేమ మంత్రి గారికి తేది 21-6-1970 నాడు రికమండు చేపించడమైనది.

టి.యఫ్.సి.సి.యస్. వైస్ చైర్మన్ పదవిలో నా పేరుతో వ్రాసిన మెమోరాండంలను గౌరవనీయులైన కేంద్ర మంత్రులకు, పార్లమెంటు సభ్యులకు ఇచ్చుటకు, శ్రీ. ఎ.యల్. మల్లయ్య గారు ఢిల్లీకి పోఘనప్పుడు ఇచ్చియుంటిని. ఆ వినతి పత్రమును దీనితో జతపర్చినాను. దానిని నామిత్రుడు, క్లాస్‌మేటగు నిజామాబాద్ జిల్లా మాజి యం.పి. శ్రీ యం. నారాయణరెడ్డి గారు చూసి, లోకసభలోనున్న తోటి యం.పి. లందరికి ఇచ్చుట వలన, మత్స్యకార్మికులందరిని యస్.టి.లో చేర్చవలెనని ఆనాటి 25గురు యం.పి.లు సంతకములు చేసి కేంద్ర సాంఘిక, న్యాయమంత్రిగారికి తేది 16-5-1970 నాడు లెటరు ద్వారా కోరియుండిరి. ఆ లెటరును దీనితో జతపరిచినాను. అంతేకాకుండా తేది 18-5-1970 నాడు జరిగిన లోక సభలో కొందరు యం.పీ.లగు శ్రీ జి.యస్. రెడ్డి, శ్రీ జి. వెంకటస్వామి, శ్రీమతి సంఘం లక్ష్మిభాయి గార్లు ఇంకా ఇతరులు తమ అమూల్యమైన వాదనలను, అభిప్రాయములను తెల్పియుండిరి. ఈ విషయములను పరిశీలించి తేది 17-11-1970నాడు కేంద్ర మంత్రి వర్గము మత్స్యకార్మికులను యస్.టి.లో చేర్చుటకు లోకసభలో బిల్లు ప్రవేశపెట్టబడినది. కాని ఆనాటి భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధి గారి సమ్మతముతో పాసు (శాసనము) కావలసిన బిల్లు, లోకసభ రద్దు కావటం వలన నిరుపయోగమైనది. ఇది మన దురదృష్టకరమైన విషయము. తరువాత శ్రీయుతులు ఎ.యల్. మల్లయ్య, కె. కృష్ణగార్లు వారి గ్రూపు వాండ్లు కలిసి, వేరు వేరుగా స్వర్గీయ పూలన్‌దేవి మాజి యం.పి. గార్కి హైదరాబాద్ నగరము లో సన్మానములు చేసి, ఢిల్లీకి పోయి విజ్ఞప్తులు ఇచ్చి, చేసిన ప్రయత్నములు ఫలించనందున, గత 38 సంవత్సరముల నుండి లోకసభలో బిల్లు పాస శాసనము కాకుండనున్నది. ఢిల్లీకి పోయి వచ్చిన వారే దీనికి ప్రయత్నం చేయుచున్నారనుట సమంజసమైనది కాదు. కనుక పెన్నొకరిది,

పేరొకరిది, శ్రమ ఒకరిది, ఖ్యాతి మరొకరిది కాకూడదు. ఇది సమిష్టి సమస్య. అందరము కలిసి ప్రయత్నించితే ఏదైన సాధించగలము.

మన రాష్ట్ర కోస్తా ప్రాంతములో నున్న అగ్నికుల క్షత్రీయులు, పల్లీయుల పేర్లు యస్.సి. మరియు యస్.టి. సవరణ డ్రాఫ్టు బిల్లు 1967లో ఏనాడో చేర్చబడి యున్నవి. నియమనిబంధనల ప్రకారము చర్యలు తీసుకోగలమని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ ఆఫీసువారు తేది 6-2-1995 నాటి లెటరు ద్వారా స్వర్గీయులైన పి.లక్ష్మణ్‌రావు మాజి యం.యల్.ఏ. గార్కి తెలిపినారు. ఆ లెటరును దీనితో జతపరిచినాను. మానవుడు ఆశాజీవి. మంచియే జరుగగలదని కోరుకుందాము.

## జలాశయములలో చేపల వేటకు ఉచిత లైసన్సులు

తేది 9-9-1971 నాడు రాంకోటి సరోజినిదేవి హాలులో తెలంగాణా ప్రాంతము మత్స్యకార్మికుల మహాసభ శ్రీ బి. బాలయ్య మాజి యం.యల్.ఏ. గారి అధ్యక్షతన జరిగినది. ఆనాటి మాజి ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి గారికి టిఎఫ్‌సిసిఎస్ వైస్ ఛైర్మన్ పదవి బాధ్యతన నేను వినతి పత్రము ఇచ్చియుంటిని. అప్పుడే సమస్త ప్రాజెక్టులు, జలాశయములు, సరస్సులు నదులలో చేపల వేటకు ఉచిత లైసన్సు పద్ధతి అమలుకు తేది 30-11-1971 నాడు ఆర్డర్లు జారి అయినవి. కాని అవి ఇప్పుడు నిరుపయోగమైనవి. మత్స్యకారులెవరు దాని వలన లాభము పొందలేదు. అందువలన రద్దు చేసిన ఆర్డరులను తిరిగి అమలు చేయుటకు కృషి చేయవలసియున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానమైన చిన్న, పెద్ద నదులు 40 వరకు, గోదావరి, కృష్ణ, పెన్న, వంశధార మొదలగునవి ఉన్నవి. వీటిలో జూన్ నుంచి అక్టోబరు వరకు వర్షకాలములో ఎక్కువ నీరు ప్రవహిస్తున్నది.

## తెలంగాణ మత్స్యకార్మికుల కేంద్ర సహకార సొసైటి-ఎన్నికలు-పోలీసుల జోక్యము

ఒకరికోసం అందరు, అందరికోసం ఒకరు సిద్ధాంతం ప్రాతిపదికగా స్వర్గీయులైన పి.యల్. పాపయ్యగారు ఈ సొసైటిని రిజిష్టరు చేపించియుండిరి. తెలంగాణాలోని అన్ని సొసైటీల ప్రతినిధులు కలిసి స్వర్గీయులైన పి.యల్.పాపయ్య గారిని తరువాత కీ.శే. యం.యల్. దేవరాజు గారిని కార్యదర్శిగా, నన్ను కీ.శే. ఘూంశిరాం, ఆంబటి బాబయ్య, శ్రీ ఎ.యల్. మల్లయ్య ఇతరులను బోర్డు సభ్యులుగా ఎన్నుకొని యుండిరి. మత్స్యశాఖ డైరక్టరు / కమీషనర్ గారు ఈ సొసైటికి ఛైర్మన్‌గా నున్న కాలములో జరుగుచున్న లోపములను, అక్రమాలను, విచారించి, తొలగించుటకు నా నాయకత్వములో ఏర్పాటు చేసిన త్రిసభ్యకమిటిలో స్వర్గస్థులైన యం.యల్.దేవరాజు, శ్రీ. ఎ.ఎల్. మల్లయ్యగార్లు మెంబర్లుగానుండిరి. ఈ సొసైటి ఆర్థికాభివృద్ధికి అనేక సూచనలతో తేది 27-8-1967నాడు ఛైర్మన్ గారికి రిపోర్టు ఇచ్చియుంటిని. తరువాత జాయింట్ డైరెక్టరుగారు ఛైర్మన్‌గా, నేను వైస్ ఛైర్మన్‌గా ఎన్నికైనాను.

తేది 12-5-1972 నాడు ఈ సొసైటి ఎన్నికలు ఘర్షణలు, పోలీసు జోక్యముతో జరిగినవి. కీ.శే.

వై సత్యనారాయణ మాజి యం.యల్.ఏ. గార్కి మెజారిటి సభ్యులు లేనందు సర్వసభ్యమీటింగునకు రాలేదనే సాకుతో మీటింగు వాయిదా వేసి, మినిట్సు బుక్ తీసుకొ ప్రయత్నించగా, మీటింగుకు అధ్యక్షత వహించిన నేను, తీర్మానముల బుక్కును లాగుక పెనుగులాట నుండి, తప్పించుకొని పోయి, అబిడ్స్‌లో నున్న పోలీసుస్టేషన్‌లో నేను అ పట్టుకున్నానని నన్ను అరెస్టు చేయవలెనని యం.యల్.ఏ. గా ఇన్స్‌పెక్టరును కోరియుండిరి. పోలీసులు వచ్చి విచారణ చేసి, అతని ఫిర్యాదు నిరాధారమైనందున, ఎన్నికలు అయ్యేంత వరకు పోలీసులున్నారు. ఎన్నికలు జరిగినట్లు మత్స్యశాఖ అధికారి ఏ.డి.ఎఫ్. గారికి నేను రిపోర్టు ఇచ్చియుంటిని. అతను కూడ తానే ఎన్నికైనట్లు హైకోర్టులో పిటిషన్ వేసినాడు. కాని నిజాన్ని నిరూపించలేనందున అతనిని కార్యదర్శి పదవినుండి తొలగించడమైనది. జరిగిన పరాభమును భరించలేక యం.యల్.ఏ.గా మత్స్యశాఖ అధికారులపై ఒత్తిడి చేసి, వారు చెప్పిన ఉపాయము ప్రకారముగ, నిజామాబాద్ జిల్లాలోని కమ్మరి పెల్లి సొసైటి కార్యదర్శి గారిని లొంగదీసుకొని, ఆ సొసైటి ప్రతినిధిగా నేను ఎన్నికైనట్లు, మినట్స్ బుక్కులో రాసిన తీర్మానము పేజిని చింపివేసినందున, నా ప్రాతినిధ్యము బోగస్‌గా భావించి ఎన్నికలు రద్దు చేసియుండిరి. తీర్మానముల రిజిష్టరు ప్రతి సొసైటికి ప్రాణం వంటిది. దాని కొరకు ప్రింటు చేసి నంబర్లతోనున్న రిజిష్టరునే ఉపయోగించవలెను.

ఈసొసైటి పేరును హైదరాబాద్‌కు బదులుగా తెలంగాణ సొసైటిగా మార్చి, బైలాస్‌లో అనేక మార్పులు చేసి, మత్స్యశాఖ అధికారులకు బదులుగా చైర్మన్ పదవికి ఎన్నికలు ఏర్పాటు చేయుట వలన, మన సంఘ సోదరులు కొందరు చైర్మన్ పదవికి ఎన్నికైనారు. కాని సొసైటి ఆర్థికముగ అభివృద్ధి జరుగనందున కాకులను కొట్టి గద్దలకు వేసినట్లైంది. సొసైటికి సంబంధించిన ధనము, వనరుల దుర్వినియోగంపై అసెంబ్లిలో చర్చజరిగినది. ఒకరికి శిక్షపడినది. కొందరు ఒకరిపై ఇంకొకరు కక్ష కట్టి నిందారోపణలు చేసుకుంటూ కరపత్రములలో దూషించుకున్నారు. నిప్పులేనిదే పొగరాదనట్లుగా మెరిసేదంతా బంగారం కానట్లుగా నీతిమంతులెవరో తెలియదు. మన సంఘ సోదరులెవరైన బాగుపడినట్లైతే సంతోషము. ఇప్పుడు ఈ సొసైటిని, ఆంధ్రప్రదేశ్ మత్స్యకార్మికుల కేంద్ర సొసైటీల సమాఖ్య / ఫెడరేషన్‌లో లీనము చేసినారు.

## ఆంధ్రప్రదేశ్ మత్స్యకార్మికుల కేంద్ర సహకార సంఘముల సమాఖ్య-అక్రమాలు-ఎన్నికలు

మత్స్యకారుల సంక్షేమము, వారి వేటకు అవసరమైన తెప్పలకు బిగించే యంత్రాలకు 10 వేయిల రుపాయలు, నావలకు బిగించే యంత్రాలకు 12 వేయిల రుపాయల సబ్సిడి ఇస్తూ, కొన్ని కోట్ల రుపాయల వ్యయంతో చేపట్టిన ప్రత్యేక పతకంలో, ఈ సమాఖ్య ద్వారా వందల ఫైబరు గ్లాసు తెప్పలు, నావలు సరఫరా చేసియుండిరి. వీటిలో ఎక్కువ శాతం మత్స్యకార్మికులు కాని బోగస్ వ్యక్తులకే రాయితీలు, సబ్సిడీలు ఇచ్చారన్న ఆరోపణలను, అక్రమాలను అరికట్టుటకు మత్స్యశాఖ మాజీ మంత్రిగారైన శ్రీ యస్.

నరసింహారావు గారు జిల్లాల వారిగా సర్వే కార్యక్రమాన్ని జరిపియుండిరి. అక్రమాలు చేసిన వాళ్ళకు తప్పకుండా శిక్ష పడుతుందన్న భయం, నమ్మకం కలిగితే మార్పు వస్తుంది. మంచికి గౌరవం, చెడుకు శిక్ష ఉండాలి. పదవి, అధికారం, సంపద నున్న చోట అక్రమాలు జరుగుట సహజము. సమాజము, ప్రజలు ఇప్పటికైనా మేల్కొని, జాగరూకతతో ఉంటే తమ ప్రయోజనములు కాపాడుకోగలరు.

ఈ ఫెడరేషన్ / సమాఖ్య ప్రజలది. సహకారచట్టము, రూల్సు ప్రకారముగ దీని పరిపాలన ప్రజలు, సభ్యులతో ఎన్నికైన ప్రతినిధుల వలన నడుపవలసియున్నది. కాని ఎన్నికలు జరుపకుండానే ప్రభుత్వము తమకు ఇష్టమున్న వారిని ఛైర్మన్ పదవికి నామినేట్ చేయుట వలన సభ్యులకు కష్టములు కలుగుచున్నవి. నామినేటెడు ఛైర్మన్‌గారు అవసరమైన బోర్డు ఏర్పాటు చేయుటకు అనుభవజ్ఞులైన, చైతన్యవంతులైన, వివాదరహితులైన వ్యక్తులను మత్స్యకార్మికుల ప్రతినిధులకు అవకాశము కల్పించకుండానే తమకు ఇష్టము వచ్చినట్లుగ సమాఖ్యను నడుపుట న్యాయమైన చర్యకాదు.

మత్స్యకారులు దినదినము ఎదుర్కొనుచున్న సమస్యలను పరిష్కరించుటకు, చట్టరీత్యా గంగపుత్రులకు లభించవలసిన సదుపాయములన్ని కలిగించుటకు శక్తివంచన లేకుండా ప్రయత్నించవలసియున్నది. అతివృష్టి, అనావృష్టి, సునామి వంటి ప్రకృతి వైపరీత్యాలవల్ల జలాశయములు, చెరువులు, కుంటలు తెగి, చేపలు కొట్టుకొని పోవుట వలన మత్స్యకార్మికులు తీవ్రంగా నష్టపోయినారు. కాబట్టి ఎక్టారుకు రెండు వెయిల రుపాయిలచొప్పున నష్టము అంచనా వేసి, చెరువు విస్తీర్ణాన్ని బట్టి పరిహారం మంజూరు చేయవలసియున్నది. అందువలన వీరిని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన, సమాఖ్యపైన ఉన్నది. సమస్యల పరిష్కారం కోసం అందరము సంఘటితముగ పోరాటం చేయుట చాలా అవసరము. అందరు ఐకమత్యముతో సమాఖ్యకు తొందరగా ఎన్నికలు జరుపుటకు ప్రభుత్వముపై ఒత్తిడి చేయవలసియున్నది.

దేశంలో మత్స్యపరిశ్రమాభివృద్ధి కొరకు "జాతీయ కేంద్ర మత్స్య పరిశ్రమ అభివృద్ధి బోర్డును" హైదరాబాద్‌లో ఏర్పాటు చేసినారు.

## నాకు వ్యతిరేకముగ ప్రచారము – మా ఆఫీసుకు రిపోర్టులు– సంఘ సేవకు అనుమతి

హైదరాబాద్ నగరములో నున్న మన సంఘీయులకు కీ.శే. వై. సత్యనారాయణగారి పై వ్యతిరేకత నుండుట వలన రంగారెడ్డి జిల్లాలో నున్న రావిర్యాల గ్రామసొసైటిలో సభ్యునిగా చేసి, ప్రతినిధిగా తెచ్చి, తెలంగాణ కేంద్ర సొసైటిలో మెంబరుగా చేసి, కార్యదర్శిగ ఎన్నిక చేపించిన తరువాత ఛైర్మన్‌గా ఎన్నికైనారు. ఆ విశ్వాసము లేక కృతఘ్నత హీనులై, నేను సంఘీయులకు చేయుచున్న సేవలను చూసి సహించలేక, నాకు వ్యతిరేకముగ మా ఆఫీసుకు యం.యల్.ఏ.గా రిపోర్టు చేసినారు. అదెట్లనగా నేను దినమంత సంఘ పనులు, కేంద్ర సొసైటి కార్యములలో పాల్గొనుచున్నట్లు, మా ఆఫీసు వారు, నాకు ఎట్లు

అనుమతి ఇచ్చినారని, నాపై తగు చర్యలు తీసుకోవలెనని తేది 27-12-1970 నాడు మా ఆఫీసుకు రిపోర్టు చేసియుండిరి. అందుకు నేను వాలెంటరీగా, ఏ ప్రతిఫలము ఆశించక, నిస్వార్థముగా, ఉచితముగా సంఘసేవ చేస్తున్నందుకు "గవర్నమెంట్ సర్వీస్ కండక్ట్ రూల్స్ ప్రకారము" అనుమతి ఇవ్వవలెనని కోరియుంటిని. నాకు అనుమతి ఇచ్చుటకు ప్రభుత్వము అంగీకరించినది. కాని నా సేవలు కుల ప్రజలకు, సంఘమునకు అవసరమని బాధ్యతగల సంఘనాయకులు లెటరు ద్వారా కోరవలెనని షరతు పెట్టియుండిరి. ప్రభుత్వ లెటరును దీనితో జతపరచినాను. కాబట్టి ప్రభుత్వమును కోరుటకు, సంఘంవి 2,3, లెటర్లు ఇవ్వుమని శ్రీ ఎ.యల్.మల్లయ్య గారిని అడిగితే సంఘం లెటరు ప్యాడు అయిపోయినదని చెప్పినారు. కొంత కాలము తరువాత ఇచ్చిన సంఘం లెటర్లపై విషయములు టైపు చేయించి, సంఘనాయకుల సంతకములు తీసుకున్న తరువాత, ఆ లెటరును మా ఆఫీసు అధికారులను కలసి ఇచ్చుటకు ఎవరూ ముందుకు రాలేదు. నేను ఇతరులము కలసి ఉన్నా గ్రూపుకు ఇతనిని అధ్యక్షులుగా చేసియుంటిని. అనేక రకములైన సమస్యలను తీర్చుటకు వారు నా సహాయ సహకారములను తీసుకున్నారు. మేలు చేసిన వారికి కృతజ్ఞత తెలుపుట మానవుని కనీస ధర్మం. నిజామాబాద్ జిల్లా సంఘము అధ్యక్షునిగా, నేను సంఘీయులకు చేస్తున్న పనులను చూసి సహించలేక, నాకు తెలుపకుండా, నాకు వ్యతిరేకముగా జిల్లాలో మీటింగులు పెట్టి, ప్రచారము చేయుట, ఏరు దాటిన తరువాత తెప్పను కాల్చివేసినట్లుగ మిత్రద్రోహం చేసినారు. సాంఘిక, నైతిక సేవలను రాజకీయము చేసి సంఘ నియమమును ఉల్లంఘించినారు. పై విధముగా వారు చేసిన పనులు ఉపకారమునకు బదులుగా అపకారము చేసినట్లుగా, కూడు బెట్టిన వారిని కూలద్రోయునట్లుగ నున్నది. ఆపదలో ఆదుకున్న వారికి ఏమి ప్రత్యుపకారం చేయగలను అనే సదాలోచన వారికి కలుగనందుకు విచారము కలిగినది. వ్యక్తిగతముగా నాపై అన్ని రకాల చెడు ప్రచారము చేసినారు. ఎవరికి తోచినట్లు వారు మాట్లాడినారు. నాలుకకు ఎముక లేదు. అది ఎట్ల అంటే అట్లు తిరుగుతుంది. నిండా కాసిన చెట్టుకే రాళ్ళ దెబ్బలు. అదే విధముగా మంచి పనులు చేసిన వారికే ఎన్నో కష్టనష్టములు వస్తుంటాయి. ఎన్ని ఆటంకములు వచ్చినప్పటికి ధైర్యముతో అందరి క్షేమము కొరకు మంచిపనులు, సేవలు చేస్తునే యున్నాను. దైవము మంచికి చెడుపు చేయదు. "యద్భావం తద్భవతి" అన్నట్లుగా మనము ఎవరికి అన్యాయము, చెడు చేసిన దాని ఫలితము పదిరెట్లు అనుభవించవలసి వస్తుంది. అందుకే "హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్" అన్నారు. తోటి వారికి చేతనైనంత మంచి మేలు, సేవ చేయుట మంచిది.

## గూండ్ల, బెస్త కులములు - కులము కాదు కల్చర్ ముఖ్యము

కృతయుగములో కులములు, వావి వరుసలు ఏమీ లేకుండెను. కాని ఈనాడు మనం కుల, వర్గ సమాజములో జీవిస్తున్నాము. ప్రాచీనకాలములో ప్రతి మనిషి తనకు అవసరమైన అన్ని పనులను తానే స్వయంగా చేసుకొనుటకు సమయం లేనందున, సక్రమముగ త్వరగా పూర్తి చేయలేనందున, పనుల (శ్రమ)ను పంచుకోవడం వలన ప్రారంభమైన వృత్తి, కుల వ్యవస్థ. తరువాత కాలములో మతం, వర్గం వల్ల,

సాంఘికాచారాల వల్ల, కర్మ సిద్ధాంతం వల్ల వంశపారంపరమైనవి. మత్స్యకార్మికుడు నీటిలో దిగకపోతే రుచికరమైన, పౌష్టికమైన చేపలు దొరకవు. అట్లే ప్రతి కార్మికుడి పని, క్షత్రియుడిపాలన, బ్రాహ్మణుడి పూజ అన్నీ సమానమే. సమాజములో ఏ కులము, ఏ పని చిన్నది, పెద్దది కాదు. జన్మను, కర్మను బట్టి మనుషుల మధ్య వివక్ష చూపడం ధర్మంకాదు. భారతదేశంలో సుమారు 6748 కులాలున్నాయి. ఈ అనేక కులములలో రెండు కులములగు గూండ్ల, బెస్త సభ్యులందరు సంఘ నియమనిబంధనల ప్రకారం సమానమే. శ్రీ ఎ.యల్. మల్లయ్య గారికి సదభిప్రాయము లేనందువలన గూండ్ల కులమును సంఘం నుండి తీసివేస్తాననుచున్నందుకు కారణములు తెలుపవలెనని లేదా సంఘనియమానుసారముగ ఎందుకు చర్య తీసుకోకూడదో తెలుపుమని తేది 30-10-1996 నాడు, అంతకు ముందు కూడ రాసిన లెటర్లకు బాధ్యత గల వ్యక్తిగ ఇంతవరకు సమాధానము ఇవ్వలేదు. ఇటువంటి అసూయ, అహంకార బెదిరింపు ధోరణి మంచిది కాదు. గూండ్ల కులమును తీసివేయుటకు ఎవరికి అర్హత లేదు. వారు చైతన్యవంతులు, ఎవరి దయాధర్మముల పై ఆధారపడి లేరు. వారు శ్రమజీవులు, ఆత్మాభిమానులు, పౌరుషముగల వారు. గ్రామములలో నుండే గూండ్ల, బెస్తలు, ఇతరులు కలసి, మెలసి, ఐకమత్యముతో చెరువులలో, ప్రాజక్టులలో చేపల వేట చేయుచున్నారు. సంఘము ద్వారా ప్రభుత్వమునకు రాసే లెటర్లలో, పత్రికలలో గూండ్ల కులము పేరు రాయుట లేదు. ఇప్పుడు వివాహములకు పిల్లలను ఇచ్చి పుచ్చుకునే సంబంధ బాంధవ్యములు దినదినము పెరుగుచున్నవి. ఇట్టి సమయములో వారిలో భేద భావము కలిగించి, అనైక్యత సృష్టించు నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలసి యున్నది. మనుష్యుల మధ్య ఉండవలసినవి మానవత విలువలే కాని కుల, వర్గ, వైషమ్యములు కావు. రాజు కాని కూలివాడు కాని, గూండ్ల, బెస్తలు కాని వాళ్ళ హోదాలు, కుల భేదాలు మనుష్యులకే గాని భగవంతుడి దగ్గర ఇవేవి ఉండవు. క్రమశిక్షణ లేని సంఘం, కృతజ్ఞత లేని స్నేహం, సత్యం లేని మాటలన్నీ నిరుపయోగములే.

శ్రీ ఎ.యల్. మల్లయ్య గారు ఇంకా ఇతరులు, నేను కలసి సంఘ కార్యములు నిర్వహించినాము. కాని వారు నా తత్వంను అర్థం చేసుకోలేదు. నేను ఏది చేసినా ప్రజల అభివృద్ధి, మంచి కోసమే గాని, నా స్వంతం కోసం, పదవుల కోసం నేనెప్పుడు ఆశపడలేదు. దైవానుగ్రహమువలన పొందిన విద్యను, విజ్ఞానమును, నా శ్రమను సమాజసేవకు వినియోగించినాను. కాని డబ్బుకు అమ్ముకోలేదు. ఇది నా కర్తవ్యంగా భావించి, ఆచరించినాను. ఎందుకనగా "డ్యూటీ ఈజ్ గాడ్ - వర్క్ ఈజ్ వర్షిప్." కర్తవ్య నిర్వహణయే దైవారాధన-పనియే పూజ. సేవయే దైవముగా భావించి, ఏమి జరిగినా మంచికోసమే, దైవేచ్ఛగా భావించినాను. కాని వారు నా సహచరులైన కీ.శే. చంద్రకాంత గారు, ఇతరులకు పదవులు, ఇతర ప్రయోజనముల ఆశ చూపి, లొంగదీసుకొన్నారు. పుట్టి పెరిగిన కులముపై మంచి భావములు లేని కేంద్ర నాయకులకు, వారి చర్యలకు సహాయము చేసి మోసపోయినారు. కులగౌరవమును మన్నను కాపాడుటకు ధైర్యముగా నా కులము, నా దైవము అనే భావమును స్థిరముగ పెట్టుకోవాలి. ఏ కులము వారు ఆకులముపై అభిమానము పెంచుకోవటములో తప్పులేదు. కాని ఇతర కులముపై చెడు భావము

కలిగియుండుట మానవత్వము కాదు. మనం ఇతరులకు గౌరవము ఇస్తున్నామంటే అది మనలను మనం గౌరవించుకోవడం, మన మర్యాదను కాపాడుకోవడమనే విషయం మరచిపోకూడదు. మన మాటలలో, చేతలలో మర్యాద కనిపించాలి. మర్యాద ఇచ్చి పుచ్చుకునే ఆదర్శ సంప్రదాయం. దీనిని అందరు పాటించాలి. సంఘ ప్రయోజనములు దెబ్బ తిన్న ఫర్వాలేదు కాని వేరే కులంవారు గుర్తింపు గౌరవం పొందవద్దనే సంకుచిత భావం కలవారున్నారు. ఏ ఒక వ్యక్తి సమాజంలో హీరో కాదు, ఇతరులు జీరోలు, చెంచాలు, తోలు బొమ్మలు కారు. నేనొక్కడినే నాయకుడిని, నన్ను అంగీకరిస్తేనే మంచిదనే నిరంకుశభావంతో ఆత్మస్తుతి పరనిందకు పాల్పడక హుందాగా అందరు వ్యవహరించాలి. ఏ వ్యక్తి వల్ల సంఘంలో ఇతరులకు కలిగే మేలు ఎంత ఉన్నదో అతడు అంతే గౌరవానికి అర్హుడు.

జగత్తంతా ఒక గృహము. మానవులంతా ఒక కులము, అందువలన కల్చర్, గుణము ప్రధానము గాని కులము కాదు. కులం మారిన, పోయినా ఫర్వాలేదు. ఎవరినైనా పెండ్లి చేసుకోవచ్చుననే కొత్త రకమైన ఫ్యాషన్లు వచ్చినవి. కాని కల్చర్‌ను లక్ష్యములో పెట్టుకోవాలి. అందరిది ఒకే మానవ కులము. అందరికి దేవుడొక్కడే. అందరిలో ప్రవహించే చీము, నెత్తురు ఒకే మాదిరిగా ఉండును. మంచితనాన్ని, మానవత్వాన్ని మించిన కులము, మతము లేదు. కాని కల్చర్, గుణములలో తేడాలుంటాయి. అందరి ప్రవర్తనలను, నడకలను దృష్టిలో పెట్టుకోవాలి. అందరి ప్రవర్తన మంచిగా ఉండాలి. అప్పుడే సంఘములో పరివర్తన తీసుకొని రాగలము. అందువలన ఇప్పటికైనా ప్రవర్తనను మార్చుకొని, అహాన్ని విడనాడి, చేసిన తప్పును గ్రహించి, పశ్చాత్తాపడుటయే ఉత్తమ ధర్మము. అప్పుడే సామరస్యం, స్నేహభావం పెరుగుతుంది. ఒక జాతికి, కులమునకు అవమానము జరిగినప్పుడు గొప్ప గొప్ప నేతలే క్షమాపణలు చెప్పిన సందర్భాలు చరిత్రలో చాలా ఉన్నవి. పుట్టుక, కులము, వృత్తి, డబ్బు, పదవి, పలుకుబడి మొదలగు భేదములున్నంత వరకు చీలికలు కలిగి మనం స్వచ్ఛమైన సంఘం నిర్మించుకోలేం.

ఇప్పుడు నా వయస్సు 79 సంవత్సరములు. ఆరోగ్యము మంచిగా ఉన్నంత వరకు సంఘీయుల సమస్యల పరిష్కారమునకు కృషి చేయుచునే ఉండగలను. వయోవార్ధక్యమే తప్ప మనోవార్ధక్యం ఉండదు. వయస్సు పెరిగినా ఉత్సాహం తగ్గకూడదు. మత్స్యకార్మికుల క్షేమము, అభివృద్ధి కొరకు పాటు పడు సమర్థులైన నాయకులు చాలా అవసరము. ఎవరి స్వార్థము వారిది. అందుకే "ఫిష్ ఈజ్ బెటర్ దాన్ సెల్ఫిష్" అనగా స్వార్థపరుడికంటే నీటిలో సంచరించే చేప మేలు అన్నారు.

## కులములు - ఉపకులములు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జారీ చేసిన వెనుకబడిన కులముల జాబితము గ్రూపు "ఎ" ఒకటో నంబరులో మత్స్యవృత్తిపై ఆధారపడి జీవించే వారి మొత్తం 13 కులములున్నవి. కులం అనేది సామాజిక అంశం. అవి ప్రాంతీయముగ వేరు వేరు కుల పేర్లతో పిలువబడుచున్నప్పటికి వాటన్నిటికి ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నది కాని కొందరు సంఘ నాయకులు మత్స్యకారులను కులములని, ఉపకులములని విభజించినారు. ఇది సహేతుకమైనది కాదు. చిన్న పెద్ద కులములు లేవు. కులములన్ని సమానమే.

ఉపకులములని ఎక్కడా లేవు. ప్రాంతముల వారిగా మత్స్య కార్మికుల కులముల పేర్లు వేరు వేరుగా నున్నవి. కాని సామాజికముగా, సాంస్కృతికముగా ఆర్థికముగా, నైతికముగా, రాజకీయముగా వారి జీవన స్థితి గతులలో మార్పులు లేవు. కులాలు కులవృత్తులు, విశ్వాసాలు మనుష్యులను వేరు చేయుటకు ఉద్దేశించినవి కావు. అందరిని సమైక్యపరచడమే వాటి లక్షణము.

## నాయకుల లక్షణములు - సస్పెన్షనులు

సంఘ నియమములను, క్రమశిక్షణలను పాటించుచు ఇతరులకు ఆదర్శముగ నుండవలెను. కొందరి ఆలోచనలు, ఆచరణలు చాలా వింతగా నున్నవి. ఆపద మొక్కులు, సంపదల మరుపులు ప్రకారము అవసరమున్నప్పుడు అయ్యా అనడము, అవసరము తీరిన తరువాత కృతజ్ఞతనైన చెప్పాలనే సంస్కారమే లేని నోట అతనెవరో అనే మాట కాక ఇంకేమి వస్తుంది. సొంత పురైకు తోచదు. వేరే ఇుద్ర సూచించినా ఆచరించరు. ఇది వారి ప్రత్యేకత. ప్రతి మనిషి గురించి ఇతరులు ప్రశంసించడమో, విమర్శించడమో జరుగుచుండును. కొందరు ఎప్పుడైన ఒకరికొకరు కలుసుకున్నప్పుడు, నేను సంఘ విషయములను చక్కగా, సహేతుకముగా వ్రాసే లేఖకుడననో, మంచి వాదన సామర్థ్యముగల వాడననో ముఖస్తుతి చేస్తున్నందుకు కృతజ్ఞతలు. కాని ముఖము వెనుక వెక్కిరించడము, నిందారోపణలు చేయడము మంచి పద్ధతి కాదు. అందుకే మనస్సులో ఒకటి, మాటలలో మరొకటి, క్రియలో ఇంకొకటి, ఇదే పెద్ద పాపమన్నారు. అందరిలో ఏవో కొన్ని లోపాలుంటాయి. వాటిని చూపించిన వారిపై కోపపడక, సరిదిద్దుకుంటే మంచి నాయకులు కాగలరు. కేంద్ర నాయకులు, జిల్లాల వారి సమ్మతము లేకుండా, వారికిష్టమున్న వారిని, వారు జరిపే మీటింగులకు ప్రతినిధులుగా నామినేట్ చేసుకోవడము జరుగుచున్నది. ఇది మనసంఘ నియమావళికి విరుద్ధం. సంఘ నాయకులనే వారు ప్రజలకు గురువుగా, స్నేహితుడిగా, మార్గదర్శిగా నడుచుకోవాలి. ఎట్టి పరిస్థితులలోను కార్యకర్తలతో తగవులాడరాదు. అందరి విశ్వాసాన్ని పొందుతూ సోదరప్రేమభావముతో వ్యవహరించాలి. అందరి గౌరవము పొందాలి. మనము ఏ పని చేసినా, భగవంతుని తృప్తి నిమిత్తం చేయాలి. ముఖ్యంగా "దైవప్రీతి, పాపభీతి, సంఘనీతి" అలవర్చుకోవాలి. కనుక ప్రేమ, నిస్వార్థసేవను పెంచుకోవాలి. మనిషి మంచితనము ఎక్కడ అంతమవుతుందో అక్కడే రాజకీయము, సాంఘిక సేవలు, నాయకులు ప్రారంభమవుతారనే భావన సర్వత్రనున్నది. కొందరు సీనియర్ నేతలు సదుద్దేశముతో కుల సోదరులను ఉద్ధరించుటకు చేసిన కృషి సేవలను మరువక, వారిని సంఘ సమావేశాలకు ఆహ్వానించి, సముచిత స్థానము, మర్యాద కలుగచేయుట సంఘ సంప్రదాయము.

నాయకులు చేసే పనులలో పారదర్శకత, చేసిన పనులకు, చెప్పిన మాటలకు జవాబు దారితనముండాలి. మూడు దినములు బతికినా ముచ్చటగా హంస వలె బతుకాలి. కాకి వలె నూరు సంవత్సరములు బతికి ప్రయోజనము లేదు. పదవులలో ఎంతకాలమున్నామనేది ముఖ్యం కాదు, ఏమి సాధించామనేది ముఖ్యం. ఎప్పుడో అవకాశాలు కొందరిని అందలం ఎక్కిస్తే, బుద్ధి బురదలోకి పోయినట్లు

30,35 సంవత్సరముల నుండి ఎన్నికలు లేకుండ, సంఘమును జేబుసంస్థగా చేసుకొని, జీవితకాలపు అధ్యక్షులుగా కొనసాగుతూ, మిగిలిన పదాధికారులను ఉత్సవ విగ్రహములుగా మార్చి, అధ్యక్షులు "తానా" అంటే మిగిలిన వారు "తందానా" అనుటమే ఉత్తమమని భావించి తన పదవులను కాపాడుకునే సభ్యులు చాలా ఉన్నారు. సంఘంలో అందరు మానవతా విలువలకు, నియమనిబంధనలకు, సంఘం చేయు తీర్మానములకు, క్రమశిక్షణకు బద్ధులై వ్యవహరించవలసి యున్నది.

సంఘమునకు ఒక నియమమున్నది. దానిని చూసి, చదివి, అర్థము చేసుకున్నారో లేదో? సంఘ నియమమనగా శాసించునది. నియమావళిలో హక్కులతో పాటు బాధ్యతల గురించి కూడా స్పష్టముగా తెలియచేసినారు. కాని ప్రజలు, నాయకులు బాధ్యతలను విస్మరించి కేవలం హక్కుల కోసం, పదవుల కోసం ప్రయత్నించడం విచారకరము. ఈనాడు నాయకులు, కార్యకర్తలందరు నియమమును పాటించుట లేరు. కారణం? భయపెట్టలేని సంఘనియమము వల్లనే. దానిపై గౌరవము, భయము, భక్తి, విశ్వాసము లేదు. కాని దైవం పట్ల, ధర్మపట్ల, సంఘ నియమము పట్ల, ఉండే భయాలు మాత్రమే కుల సంఘమునకు శ్రేయోదాయకము. ఈ సంఘం మనది, మనందరిది. అందువలన నియమము, క్రమశిక్షణను ఉల్లంఘించిన వారిని సంఘ పదవుల నుండి సస్పెండు చేయాలి. నేరమునకు తగిన శిక్ష ఉండాలి. శిష్ట రక్షణ, దుష్ట శిక్షణ లేక పోతే రక్షణ లేదు. మహాసభ జరిపి, ఎన్నికలు నిర్వహించి, కొత్త కార్యనిర్వాహక వర్గమును ఏర్పాటు చేయుటకు అందరు ప్రయత్నం చేయవలసి యున్నది. నియమాన్ని, చట్టాన్ని తన పని తాను చేసుకోనివ్వవలసినదే. సంఘ సమైక్యత కావాలో? సంఘం విచ్ఛిన్నం, ముక్క చెక్కలు కావాలో ఆలోచించి ప్రవర్తించండి.

## గంగ పుత్రల సంఘములు - ఎన్నికలు

సంఘం అంటే ప్రజల నుంచి, ప్రజల చేత, ప్రజల కోసం ఎన్నికై పనిచేసే సంస్థ. జీవితపు అన్ని రంగములలో ప్రగతి సాధించుటకు తడి, పొడి సంఘములున్నవి. కులపరమగ కృషి చేయుటకు "గంగ పుత్ర సేవ పొడి సంఘం, పుట్టుకతో వచ్చిన కులవృత్తిని ఆధారము చేసుకొని ఏర్పాటు చేసుకున్న సహకార సంఘం, వ్యాపార, తడి సంస్థలున్నవి. ఈ రెండు ప్రజా సంస్థలు ఏ ఒక్కరి సొత్తుకాదు, ప్రజలందరివి. సమిష్టి కృషి, పోరాటం, ఆందోళన వాటి ఊపిరి.

స్వర్గీయులైన కొందరు సంఘసోదరులు, మరియు శ్రీయుతులు ఎ.యల్.మల్లయ్య, కె.లక్ష్మణరావు, యం.సత్యనారాయణ, ఎ. కొండయ్య, డి.నారాయణ, బి. బాలయ్య మాజి యం.ఎల్.ఎ. గారు ఇంకా యితరులము కలిసి నిజామాబాద్ జిల్లా, కేంద్ర సంఘములలో చాలా కాలము సంఘపనులు చేసినాము. సంఘములో నున్న గ్రూపులను సర్దుబాటు చేసి, ఏకం చేయుటకు చేసిన ప్రయత్నం ఫలించలేదు. ఎందుకనగా సైద్ధాంతిక అంశాలు, సేవా దృక్పథముతో గ్రూపులు కడితే పరిష్కారం చేయవచ్చు. కాని ఆ ముఠాలన్ని కుర్చీకోసం చేసినవే. కొందరు స్వార్థ రాజకీయాలు నడుపుతూ కుల ఐక్యతను దెబ్బ తీసినారు. కావున ఈ గ్రూపుల అంతమునకు ఎన్నికలే సరియైన మార్గము.

ఇప్పుడు సంఘ నాయకులలో నున్న పదవి వ్యామోహము, స్వార్థము వలన అనేక సంఘములు వేరు వేరు పేర్లతో వానకాలములో కుక్కగొడుగుల్లా ఏర్పాటు చేయడమైనది. "ప్రదేశ్ గంగ పుత్ర సంఘం" ఒకటే నిజమైన రాష్ట్ర సంఘం. దానితో కలసి సేవలు చేయలేక కొందరు "ఆంధ్రప్రదేశ్ గంగపుత్ర సంఘం", "ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల హక్కుల రక్షణ కమిటి", "రాష్ట్ర మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం", "ఆంధ్రప్రదేశ్ మత్స్యకార్మికుల సమాఖ్య"లను ఏర్పాటు చేసినారు. ఆంధ్రప్రదేశ్ గూండ్ల మత్స్యకారుల సంఘం పేరుతో కూడ ఒక సంఘం ఉన్నది. చాలా కాలము క్రితమే సంఘము అనే కుండ పగిలి ముక్కచెక్కలైనవి. కాని కొందరు దొరికిన ఒక ముక్కను చేతపట్టుకొని మాదే నిజమైన కుండ(సంఘం) అనే భ్రమలో ఉన్నారు. కుండ మరియు ముక్కలోనున్న భేదమును గ్రహించుటలేదు. ఈ చిన్న చూపు వలననే మంచి మాయమై చెడుపు, అక్రమము పెరుగుచున్నవి. ఇప్పుడు రాష్ట్రములో కనబడే సంఘములలో ఏ ఒక్కటి కూడ న్యాయసమ్మతమై, నియమబద్ధమైన సంఘములు కావు. ఎన్నికైన నాయకులు లేరు. వారికి కులము, సంఘము పేరుతో కార్యములు జరిపే అర్హత లేదు. అందువలన వారు చేసే పనులను లెటర్లను పరిగణలోకి తీసుకోవద్దని ప్రభుత్వమునకు, ఇతరులకు ఎందుకు రాయకూడదో ఆలోచించవలెను. ఆలస్యం, అమృతం, విషం. కావున సంఘం ఇంకా ఛిన్నాభిన్నం కాకుండా ఉండాలంటే, సత్వరమే మహాసభలు జరిపి ఎన్నికలు నిర్వహించి, సంఘ సమైక్యతను కాపాడుట అవసరము. నియమానుసారముగ మూడు సంవత్సరముల కొకసారి ఎన్నికలు జరిపి, నూతన కార్యనిర్వాహకులను ఎన్నుకోవలసి యున్నది. ప్రతి సంవత్సరము, నియమానుసారముగ, ప్రజల ధనమును, బడ్జెటును ఆమోదించుట, రాబడి ఖర్చులను ఆడిట్ చేయించుట కూడ అవసరమే. కాని అట్లు జరుగుట లేదు.

కులతత్వము, ప్రాంతీయ తత్వము, బంధుత్వము మున్నగునవన్ని సంఘ ఐక్యతకు విరుద్ధము. వాటి పేరున మనిషిని, మనిషి నుండి వేరే చేయుట అన్యాయము, అనైతికము. అందువలన కులసోదరుల జీవన పరిస్థితులను చక్కదిద్దుటకు గ్రూపులను ఏకము చేయుటకు సత్వరమే ఎన్నికలు జరుపవలసియున్నది. అన్ని విషయములను దృష్టిలో ఉంచి తేది 24-12-1972 నాడు నిజామాబాద్ జిల్లాలో జరిగిన సంఘ మహాసభకు హాజరైన సంఘీయులు రాష్ట్రములో ఒకే సంఘముండుట సహేతుకము, క్షేమమనే ఆలోచనతో గ్రూపులను ప్రోత్సహించవద్దని తీర్మానించియుండిరి. అందువలన కేంద్రములో జరుగుచున్న అన్యాయ అక్రమాలను అరికట్టుటకు అన్ని జిల్లా సంఘ నాయకులు, ప్రజలు ఆలోచించి మహాసభలు జరుపుటకు నిర్ణయములు చేయవలసియున్నది. ప్రజలు, నాయకులు ఇప్పటికైన కన్నులు తెరవకపోతే, సంఘ పునరుజీవనానికి కృషి చేయకపోతే, ఐకమత్యం, క్రమశిక్షణ లేకపోతే సంఘ మనుగడకు ప్రమాదము తప్పదు. అధికారం, అక్రమాలు, అనర్థాలు, హద్దు మీరినపుడే వాటికి అడ్డుకట్ట వేయాలి, ఎదిరించాలి, లేకపోతే విప్లవాలు, వ్యతిరేకతలు పుట్టుకొస్తాయని అన్నారు. ఒక పౌరుడిగా, సభ్యునిగా నా బాధ్యత నెరవేరుస్తూ నా అభిప్రాయములను తెలిపినాను. సంఘీయులందరు నాకు సోదరులు, మిత్రులే. నాకు ఎవరిపై కోపం గాని, ద్వేషం గాని లేదు. కాని "న శ్రేయోనియమం వినా:".

## చెరువులు - మీటింగులు

పంచాయత్‌రాజ్ చట్టం ప్రకారం 1967 వ సంవత్సరములో సమస్త చిన్న చెరువులను మత్స్యశాఖ ఆధీనము నుండి తీసి, గ్రామ సర్పంచులకు బదిలీ చేయడమైనది. నిజామాబాద్ జిల్లా మాజి కలెక్టరు శ్రీ బి.కె. పెంటయ్యా గారి వద్ద తేది 2-8-1974 నాడు మీటింగు జరిగినది. అట్లే మాజి ముఖ్యమంత్రి స్వర్గీయ పి.వి. నర్సింహరావు గారు, తరువాత మాజి పంచాయత్ రాజు మంత్రి శ్రీ యల్. లక్ష్మణదాసు గారి అధ్యక్షతన తేది 12-11-1974 నాడు సచివాలయములో మీటింగు జరిగినది. అందులో కేవలం పరిపాలన సౌలభ్యం కోసం మాత్రమే చెరువులను మత్స్యశాఖ నుండి బదిలీ చేసినట్లు తెలుపుతూ, మత్స్యకార్మికులకు ఎటువంటి నష్టము, కష్టము కలుగకుండా సొసైటీలకే ప్రాముఖ్యత నిచ్చి, చెరువులను కౌలుపై ఇచ్చుటకు ఆర్డర్లు జారి అయినవి. కాని ప్రతి సంవత్సరము కౌలు పైకము పెంచుటకు వ్యతిరేకముగ పోరాడవలసి యున్నది. అట్లే చెరువులను మూడు సంవత్సరములకు కౌలుపైన ఇచ్చే పద్ధతిని రద్దు చేసి దీర్ఘకాలిక లీజు పద్ధతిని అమలు చేయుటకు కూడ పోరాడవలసియున్నది. కుంటలు, చెరువులలోని తుంగ, గడ్డి, గడ్డలు, కట్ట మీద నున్న చెట్లు, పండ్లు ఫలములపై కూడ సహకార సంఘములకు హక్కు నుండునట్లు పంచాయత్ రాజు చట్టమును సవరించవలెనని కోరియుంటిమి.

## కౌలు పైకము వాపసు

నిజామాబాద్ జిల్లాలోని సుమారు 20,25 సొసైటిల వారు 1974-75 సంవత్సరమునకు కట్టవలసిన తహశీలు మత్స్యశాఖకు, గ్రామసర్పంచులకు రెండు సార్లు కౌలు పైకము కట్టియుండిరి. నిజామాబాద్ జిల్లా సంఘం అధ్యక్షునిగా లెటర్లు వ్రాయుట వలన మత్స్యశాఖకు కట్టిన సుమారు 20 వేయిల రుపాయలను తిరిగి సొసైటీలకు వాపసు ఇచ్చుటకు తేది 31-5-1975 నాడు మత్స్యశాఖ డైరెక్టరు / కమీషనరు గారు ఆర్డర్లు జారి చేసి యుండిరి. పైకము వాపసు తీసుకున్న సొసైటీల పేర్లు:

(1) పడకల్ రు. 581/- (2) కంజర్ రు. 195/- (3) యిందల్ వాయి రు. 350/- (4) యెల్లారెడ్డి పల్లి రు. 175/- (5) రుద్రూర్ రు. 335/- (6) గన్నారం రు. 580/- (7) కమ్మరపల్లి రు. 143/- (8) తొర్తి రు. 200/- (9) ఉప్పులూరు రు. 100/- (10) నాగపురం రు. 105/- (11) మోర్తాడు రు. 178/- (12) తిమ్మాపురం రు. 144/- (13) బషీరాబాద్ రు. 105/- (14) ఆర్మూర్ రు. 948/- (15) బాన్సువాడ రు. 315/- (16) ఇబ్రహీంపేట రు. 75/- (17) యెడపల్లి రు. 2098/- ఇంకా ఇతర సొసైటీలు కూడ ఉన్నవి. కాని దురదృష్టమేమనగా మధ్యలో కొందరు కల్సి గోల్ మాల్ చేసి సగముకన్నా తక్కువ పైకము వాపసు ఇచ్చినందుకు విచారము కలిగినది.

## ఆయాకట్ విస్తరణ - చెరువుల పర్లీకరణ

ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 40,000 చెరువులు, 35,000 కుంటలు ఉన్నట్లు ఒక అంచనా. వీటిలో కొన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, అటవీ శాఖ, దేవాదాయ శాఖలో మిగిలినవన్నీ మత్స్యశాఖ

అధీనములో నున్నవి. ప్రభుత్వ లెటరు వివరణ ప్రకారముగ తెలంగాణ ప్రాంతములో 25 ఎకరములు నుండి 100 ఎకరముల వరకు, ఆంధ్రప్రాంతములో 25 ఎకరముల నుండి 200 ఎకరముల వరకు అయాకట్ నీటి పారుదల విస్తరణ గల చెరువులు గ్రామపంచాయతీ అధీనములో ఉండగలవు. ఆయకట్ విస్తరణ పెరిగితే ఆ చెరువు మత్స్యశాఖకు బదిలీ చేయువలెనని కోరవలెను.

## ఇన్స్పెక్టర్ల నియామకం - కామారెడ్డి పెద్ద చెరువు కౌలుకు ఇచ్చుట

నిజామాబాద్ జిల్లా సంఘం అధ్యక్షునిగా, మధ్యాహ్నము కామారెడ్డిలో, సాయంత్రం ఆర్మూర్‌లో తేది 29-11-1974 నాడు మహా సభ జరిపి, శ్రీ దామోదరం మునుస్వామి మాజి మత్స్యశాఖ మంత్రి గారికి సన్మానము చేసి, వినతి పత్రము ఇచ్చియుంటిని. అందులో కోరినట్లుగా మత్స్యకార్మికుల ఎదుర్కొనుచున్న అనేక సమస్యలతో పాటు, ఆంధ్రప్రాంతము వలెనే తెలంగాణ ప్రాంతములో కూడ సొసైటీలను సక్రమముగా నిర్వహించుటకు జూనియర్ కో ఆపరేటివ్ ఇన్స్పెక్టరులను నియమించడమైనది. చాలాకాలము నుండి చేపల పిల్లల పెంపకమునకు ప్రభుత్వ అధీనములో నున్న పెద్ద చెరువును, కామారెడ్డి మత్స్యకార్మికులకు కౌలుపైన ఇచ్చుటకు ఆర్డర్లు జారీ చేయించడమైనది. శ్రీరాంసాగర్ ప్రాజక్టు వద్ద గాని, నిజాంసాగర్ ప్రాజక్టు వద్ద గాని మరొక ఫిషరీస్ ట్రెనింగ్ సెంటరు ఏర్పాటు చేయుటకు వీలు కాదని తెలిపినారు. శ్రీ యం. నారాయణ, మాజీ ప్రధానోపాధ్యాయులు ఆర్మూర్ గారి దర్శకత్వంలో జరిగిన జాలరుల నృత్యప్రదర్శనల అనంతరము మహాసభ విజయవంతముగ ముగిసినది.

## సొసైటీల రిజిష్టరు - రూల్సు సవరణ - అక్రమాలను అరికట్టుట

గతములో కామారెడ్డి తాలుక మొత్తానికి ఒకే సొసైటీ ఉండేది. అట్లే 10,20 గ్రామములను కల్పి ఏర్పాటు చేసిన ఒకే సొసైటికి కాకుండా గ్రామ పంచాయత్ చెరువులను ఆ గ్రామ సొసైటీకే కౌలుపైన ఇవ్వవలెనని లేదా వేలము వేయువలెనని నిజామాబాద్ జిల్లా కలెక్టరు గారు సర్పంచులకు ఆర్డర్లు జారీ చేసియుండిరి. అందువలన కనీసము (100) నూరు సభ్యులు, పన్నెండువందల 1200/- రుపాయల మూలధనముతో రిజిష్టరు చేయువలసియుండెను. జిల్లా సంఘం అధ్యక్షునిగా లెటర్లు వ్రాయుట వలన పాత రూల్సు (ఆర్డరు)ను సవరించి, సహకార చట్టము, రూల్సు ప్రకారముగ పదకొండు (11) సభ్యులతో కొత్త సొసైటీలను రిజిష్టరు చేయుటకు మత్స్యశాఖ కమీషనర్ గారు తేది 3-5-1975నాడు ఆర్డర్లు జారీ చేసినారు. అందువలన మోర్తాడు మండలములో నున్న మూడు గ్రామములు అనగా తొర్తి నుండి స్వర్గస్థుడైన మా తమ్ముడు టి. శంకరయ్య, యెరిగట్ల నుండి స్వర్గస్థుడైన ఆశయ్య, రాంపురం నుండి స్వర్గస్థుడైన మా బావ నర్సయ్య(ఎర్రన్న) మరియు శ్రీ దేవయ్య గార్లు వారి గ్రామ సొసైటీల రిజిష్టరు కొరకు నా వద్దకు వచ్చియుండిరి. ఆ మూడు గ్రామములకు వేరే వేరు సొసైటీలు రిజిష్టరు చేయుటకు ఒక్కొక్క గ్రామమునకు 5,6 వేల రుపాయలకంటే ఎక్కువ ఖర్చు కాకుండా రిజిష్టరు చేయించినాను. కాని మంచిని ఆశిస్తే చెడు జరిగినట్లుగా పాత సొసైటీలను చీల్చి, ఒక్కొక్క కొత్త సొసైటీలను రిజిష్టరు చేయుటకు, మూలిగే నక్కపై తాటిపండు పడినట్లుగా 30,40 వేల రుపాయలు ఖర్చు పెట్టించి, మత్స్యకారులను అప్పులకు గురి

చేసినందున, ఆనాటి మత్స్యశాఖ మంత్రి శ్రీ మల్లాడి స్వామిగారిని తేది 2-3-1994 నాడు కలసి, లెటరు ఇచ్చి, జరుగుచున్న అక్రమాలను అరికట్టవలెనని కోరియుంటిని. అందువలన బోగస్ సొసైటీలను, బోగస్ సభ్యులను తీసివేయుటకు క్రాస్ చెక్ కమిటిని ఏర్పాటు చేసినారు. ఆ కమిటీలో డివిజనల్ పంచాయత్ అధికారి (డి.పి.ఓ.) మండల్ / తహసీలు దారు, సంబంధిత గ్రామ సర్పంచులు, ఆయా జిల్లాల మత్స్య సహకార సొసైటీల అధ్యక్షులున్నారు. వీరి అనుమతితోనే కొత్త సొసైటీలను రిజిష్టరు చేయడము జరుగుచున్నది. ప్రతి సొసైటీలో నూటికి 80 మంది చేపల వేట చేసే మత్స్య కార్మికులే ఉండాలి. 15 శాతం మంది అప్పుడప్పుడు చేపలు వేట చేసే మత్స్యకార్మికులుండొచ్చు. 5 శాతం వికలాంగులు, వృద్ధులకు అవకాశం కల్పించవలెను. ఈ విధమైన నిబంధనల వలన బోగస్ సొసైటీలను నియంత్రించవచ్చును.

సొసైటీలను సక్రమముగ రిజిష్టరు చేయుటకు ప్రభుత్వము క్రాస్ చెక్ కమిటిని ఏర్పాటు చేసినది. కాని ఖర్చులను తగ్గించుటకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. జిల్లా సొసైటి అధ్యక్షులు, కుల ప్రజలు మత్స్యశాఖ అధికారులతో కలిసి సొసైటిని రిజిష్టరు చేయుటకు వేలకు వేలు ఖర్చులు చేపించుట జరుగుచున్నది. అనవసరఖర్చులు, అక్రమాలు, అవినీతిని అరికట్టుటకు తగు చర్యలు తీసుకొనవలెను.

## మత్స్యశాఖ మాన్యువల్ ఉద్యోగ అవకాశములు

మత్స్యశాఖ మాన్యువల్ ప్రకారము, మత్స్యశాఖ ఆఫీసులలో పది శాతం ఉద్యోగములకు రిజర్వేషన్ సౌకర్యములున్నవి. కాని "ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి" ఆఫీసు నుండి మత్స్యకారుల అభ్యర్థులనే మత్స్యశాఖలో ఖాళీగా నున్న ఉద్యోగములను భర్తి చేయుటకు, పంపుటకు ఇంత వరకు రూల్సు చేయకపోవడం విచారకరం. ఉద్యోగములలో భర్తీ చేయు పద్ధతి గురించి మత్స్యశాఖ కమిషనర్ గారిని కలిసి, లెటరు ద్వారా విన్నవించినాను. ఆ లెటరును దీనితో జత పరిచినాను. నిర్ణీతమైన శాతంను పాటించుటయే కాకుండా, తగిన విద్య అర్హతలు గల మత్స్యకారుల అభ్యర్థులను భర్తీ చేయుచున్నట్లు మత్స్యశాఖ డైరక్టరు, కమిషనర్ గారు తేది. 6-4-1977 నాటి లెటరు ద్వారా తెల్పినారు. ఆ లెటరును దీనితో జతపరిచినాను. కావున ఈ విషయమును దృష్టిలో ఉంచి ఖాళీ ఉద్యోగములలో మత్స్యకారులనే భర్తీ చేయునట్లు ప్రయత్నము, ఒత్తిడి చేయవలసి యున్నది.

వరంగల్‌లో నున్న చేపల వేట ట్రేనింగ్ కేంద్రములో ఉచిత వసతులతో కొందరికి ట్రెనింగ్ సౌకర్యము కల్పించి యుంటిని. ట్రేనింగ్ చేసిన వారిలో నుండి ఒకరిద్దరు మత్స్యశాఖలో ఉద్యోగములలో నున్నారు. వారిలో ఒకరు ఇన్స్‌పెక్టర్ గా నున్నారు. అట్లే కొందరు మన వారిని మా ఆఫీసులో ఉద్యోగములో చేర్పించినాను.

## భవిష్య నిధి, పి.ఎఫ్. స్కీం - వృద్ధాప్యంలో సేవ - ప్రశాంతం

ఈ కలికాలములో ఉమ్మడి కుటుంబములు లేనందున సరియైన ఆదరణ, పోషణ లేక జీవనయాన

చివర వృద్ధాప్యములో బాధలుపడుచున్న వారు అనేకులున్నారు. అందువలన సొసైటి సభ్యులందరు ప్రావిడెంటు ఫండు పథకములో చేరి, ప్రతి నెల కొంత పైకము జమ చేయాలి. కనీసము 8,10 సంవత్సరముల తరువాత ప్రతి నెల కనీసము 300 రుపాయలు పెన్షన్, కొంత నగదు దొరుకును. ఈ విషయం గురించి మత్స్యశాఖ మాజి మంత్రి శ్రీ యస్. నరసింహరావు గారిని కలిసి తేది 23-12-1999 నాడు లెటరు ఇచ్చియుంటిని. అన్ని జిల్లాలో నున్న పి.ఎఫ్. ఆఫీసులో ఒక నమూన ఫారము దొరుకును. కనీసము 21 మంది, ఆడ, మగ సభ్యులతో ఈ పథకము ప్రారంభించవచ్చును. కావున అన్ని సొసైటీల వారు ఆలోచించి, తీర్మానములు చేసి, పి.ఎఫ్. ఆఫీసు వారితో సంప్రదించవలెను.

"చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం, ఇల్లు కాలినప్పుడే నూతిని తవ్వటం" తెలివైన పని కాదు. అందువలన నేటి నుంచే పొదుపు, మదుపు ప్రారంభిస్తే, భవిష్యత్తులో, వృద్ధాప్యంలో కొంతపైకము చేతికి వస్తుంది. అప్పుడు రిటైర్‌మెంటు తరువాత, ఎవరిపై ఆధారపడకుండా, ఏమి బాధలు లేకుండా జీవించవచ్చు. అందరు ముసలితనంలో పిల్లలే చూసుకుంటారనుకుంటారు. అది నిజమైతే మంచిదే కాని కాలం మారి ఇప్పుడు భార్యభర్తలిద్దరు మాత్రమే ఉండే కంప్యూటర్ కాపురాలు ఎక్కువైనాయి. ఈనాడు ఖర్చులు కూడ పెరుగుట వలన తల్లిదండ్రులను పోషించే బాధ్యతను పిల్లలు స్వీకరించుట లేదు. అటువంటి దుస్థితిలో చేయవలసినదేమనగా ఆస్తిపాస్తులు, ఆదాయ వనరులు ఏమి లేప్పుడు, పోషించే బాధ్యతను పిల్లలు నిరాకరించినప్పుడు, స్థానిక జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌కు ఫిర్యాదు చేస్తే, వారు విచారించి భరణం, పైకము ఇచ్చుటకు లేదా పోషణ చేయుటకు ఆర్డర్లు జారీ చేయగలరు. దీనికి కోర్టు ఖర్చులు ఫీజులేమి ఉండవు. ఆపైకము చాలక పోతే సివిల్ కేసు కూడ వేయవచ్చు. కోర్టు ఆర్డర్లు, దిక్కరించిన వారికి జైలు శిక్ష లేదా జరిమానా కూడ వేయవచ్చును. న్యాయవాదులను సంప్రదించి పనులు చేయవలెను.

వృద్ధులైన తల్లిదండ్రులను "మాతృదేవోభవ-పితృదేవోభవ" అన్నారు. జీవించి ఉన్నంతకాలం శ్రద్ధతో సేవ చేస్తూ అన్న, వస్త్రాదులనిచ్చి సుఖ పెట్టడమే పితృశ్రాద్ధం, పితృతర్పణం. వారిని ఆదరించడమే పితృయజ్ఞం అని పెద్దలు తెలియజేసారు. ఈ జీవితం వారిచ్చిందే. వారి ఋణం తీర్చుకోవాలంటే ఒక జన్మ సరిపోదు. వృద్ధులైన తల్లి దండ్రులు, పితామహులను ప్రతిరోజు శ్రద్ధతో ఆదరించాలి. వారిని కష్టపెట్టడం గృహానికి, పిల్లలకు క్షేమం కాదు. వృద్ధ మత్స్యకారులు వయోభారంతో పనులు చేయలేని దశకు చేరితే, వృద్ధాప్య పెన్షన్, జీవిత బీమా పథకాల సౌకర్యములే కాకుండా వృద్ధాశ్రమములు ఏర్పాటు చేయుటకు కృషి చేయవలెను.

## కొంత భూమి ప్రతి సొసైటికి ఇచ్చుట

మత్స్య వేట, కులవృత్తి నీరు, జలముపై ఆధారపడియున్నది. ఈ వృత్తి సంవత్సరము పొడుగునా జరుగదు. చేను దున్నే వ్యక్తి లాగానే, చెట్టు గీత గీసే వ్యక్తిలాగానే వలవిసిరి చేపలవేట చేసే వ్యక్తి కూడా సమాజములో ముఖ్యమైనవాడు. చేపలు ఆహారములో ముఖ్యమైనవి. అందువలన ప్రతి గ్రామ సొసైటికి

1.2 ఎకరముల భూమి చేపల పెంపకమునకు, మడుగులు కట్టి మిగిలిన చేపలను నిలువ చేయుటకు, ఇతర సాంఘిక, ఆర్థికాభివృద్ధికి ఇవ్వవలెను. చేపలు తొందరగా చెడి పోవుట వలన మత్స్యకార్మికునకే కాదు మొత్తం దేశమునకే తీరని నష్టము కలుగుచున్నదని శీతల గిడ్డంగులు, తదితర సౌకర్యాలు లేకపోవడమే ఇందుక్కారణం అని వివరిస్తూ మత్స్యశాఖ మాజి మంత్రి శ్రీ. యన్. నరసింహరావుగారికి తేది 23-12-1999 నాడు లెటరు ఇచ్చియుంటిని. భూమి ఇచ్చుటకు సూత్రప్రాయముగ అంగీకరించి, ప్రభుత్వ పాలసీకి సంబంధించినందున ప్రభుత్వపరముగ చర్యలు తీసుకోవలసియున్నది. కాని జీవనోపాధి కోసం మత్స్యవృత్తి చేసుకునే వారికి సబ్సిడీలు, రాయితీలు, ఇతర సౌకర్యములు, కల్పించగలమని తెలుపుతు తేది 15-5-2000 నాడు లెటరు ద్వారా తెలిపినారు. ఆ లెటరు దీనితో జతపరిచినాను. అందువలన భూమి అవసరమనుకున్న సొసైటి సభ్యులు తీర్మానములు చేసి ప్రభుత్వమునకు లెటర్లు రాయగలరు.

## చెరువులోని శికిం భూమిని సాగుచేయుట

మత్స్యవేట పూర్తి సంవత్సరము పొడుగున జరుగదు. చేతి నిండా పనిలేక మత్స్యకారుడు అనేక ఇబ్బందులు పడుచున్నాడు. ఎండిపోయిన చెరువులు, కుంటలలోని శికిం భూమిని దున్నుకొని 2,3 నెలలో పంట పండించుకొనుటకు బీద మత్స్యకార్మికునకు కౌలుపైన ఇవ్వవలెనని జిల్లా కలెక్టరుకు, ఉన్నత అధికారులకు జిల్లా గంగ పుత్ర సంఘ అధ్యక్షునిగా లెటర్లు వ్రాసియుంటిని. అందువలన ప్రభుత్వ రెవెన్యూ శాఖ వారు తేది 11-12-1972 నాడు ఆర్డర్లు జారి చేసినారు. కావున తొందరగా చేతికి వచ్చే పంట పండించుటకు శికిం భూమిని కౌలుకు ఇవ్వమని యం.ఆర్.వో. / తహశీలుదారు నుండి అనుమతి తీసుకోవలెను. ఆ లెటరును జతపరిచినాను.

## జిల్లా మత్స్యకార్మికుల సహకార సొసైటి, నిజామాబాద్

శ్రీ డి. నారాయణ, ఉపాధ్యక్షులు జిల్లా గంగపుత్ర సంఘం గారు చీఫ్ ప్రమోటర్‌గా ఎన్నికై జిల్లా సహకార సొసైటిని స్థాపించుటకు చేసిన ప్రయత్నములకు కలిగిన అడ్డంకులను తొలగించుటకు, జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షునిగా నేను మత్స్యశాఖ మంత్రి, డైక్టరు గార్లను ఇతరులను కలిసి లెటర్లు ఇచ్చి, జిల్లా మత్స్యకార్మికుల సహకార సొసైటిని రిజిష్టరు చేయుటకు సహకరించినాను.

నిస్వార్థముగ, సేవాభావముతో కుల ప్రజల క్షేమము, మేలుకొరకు మనసా, వాచా, కర్మణా నిజాయితీగా కృషి చేయగల సమర్థులైన, అనుభవజ్ఞులైన వారినే అధ్యక్షులుగ, సభ్యులుగ ఎన్నుకొనవలెను. ప్రభుత్వము యిస్తున్న సబ్సిడీలు, రుణాలు, అన్ని సౌకర్యముల పంపకములో అవినీతి, అక్రమాలు, గోల్‌మాల్ జరుగ కుండ సభ్యులందరు తగు జాగ్రత్తలు తీసుకొనవలెను. జరుగుచున్న అన్యాయము, మోసాలు, అవినీతిని అరికట్టుటకు కుల కట్టడి, సంఘ నియమానుసారముగ అధ్యక్షులపై, కుల నాయకులపై కఠినమైన చర్యలు ఎందుకు తీసుకోకూడదో ఆలోచించవలెను. తప్పులు, నేరములు చేసిన వారికి శిక్ష పడుతుందనే భయము ఉంటేనే అందరు నిజాయితిగా ఉండగలరు.

ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వము మత్స్యకారుల సంక్షేమానికి ఈ ఆర్థిక ఏడాది ముఖ్యమంత్రి ప్రత్యేక పథకం ద్వారా 75 కోట్లు, ప్రధాని ప్యాకేజి ద్వారా 16.56కోట్లు, మొత్తం 91.56 కోట్ల రుపాయలను, మత్స్యకారుల ఒక్కో గ్రూపునకు 20 లక్షల రుపాయల చొప్పున "మత్స్యమిత్ర" కార్యక్రమం ద్వారా ఋణాలు అందచేస్తామని గౌరవనీయులైన మత్స్యశాఖ మంత్రి మండలి బుద్ధప్రసాద్‌గారు చేసిన ప్రకటన తేది 20-11-2007 నాటి "ఈనాడు" దిన పత్రికలో ప్రచురితమైనది. కావున మత్స్యకారులందరు ఐకమత్యముగ నుండి, అధికారులపై ఒత్తిడి చేసి, అందరికి ఋణాలు అందుటకు జాగ్రత్తగ కలిసి ప్రయత్నము చేయవలెను.

## జలక్షత్రీయు సమాజ గంగపుత్ర

ఉత్తరభారతదేశం నుండి వచ్చి, హైదరాబాద్ మచిలిపుర జిన్సి చౌరాయి లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని చాలాకాలము నుండి నివసిస్తున్నవారే జలక్షత్రీయులు (కహర్లు). వీరు చేపల వేటతో పాటు, చేపల వ్యాపారం చేస్తున్నారు. వీరికి మత్స్యకార్మికులకు ఎంత వ్యత్యాసమున్నదో అంతే సన్నిహిత సంబంధమున్నది. మత్స్యకార్మికులు చేపల వేట చేసి, తెచ్చిన చేపల సంపదను, సరసమైన గిట్టుబాటు ధరకు అమ్ముటకు మార్కెటులు అందుబాటులో లేక బాధపడుచున్నారు. చేపల వ్యాపారుల, మత్స్యకార్మికుల ప్రధాన ఆశయము మంచి లాభము సంపాదించుట. వేట చేసి తెచ్చిన చేపలు చెడిపోతే కలిగే నష్టము నుండి రక్షించుటకు ఈ రెండు వర్గముల మధ్యనే కాక యితరులతో కుదిరిన అంగీకారము ప్రకారము ఒకరు తెచ్చిన చేపలను ఇంకొకరు హైదరాబాద్, కోల్‌కత్తా, ఇతర మార్కెటులలో అమ్ముచున్నారు. వీరి మధ్య ఇప్పుడున్న పరస్పర విశ్వాసము, సహనము, ప్రేమ, సోదరభావము, కలుపుగోలుతనము ఇక ముందు కూడా కొనసాగగలదని ఆశిద్దాము. మాజీ అధ్యక్షులు శ్రీ మఖం సింహగారి తరువాత శ్రీపర్‌వత్‌సింగ్ గారు "జల క్షత్రీయు సమాజ గంగపుత్ర" సంస్థకు అధ్యక్షులుగా నున్నారు. వీరికి గల మానవతా దృక్పథముతో ఈ సంస్థ ద్వారా విద్యా, ఇతర ప్రత్యేక రంగములలో సేవా కార్యములు జరుగుచున్నవి.

## చేపల మార్కెట్లు

చాలాకాలము క్రితమే, నైజాం రాజు తన కాలములో మత్స్య సంపద అభివృద్ధి, సేవాదృక్పధముతో చేపల మార్కెటును బేగం బజారులోని నిర్మించియుండిరి. అటు తరువాత ప్రజాప్రభుత్వాలు ఏర్పాటై 60 సంవత్సరములు గడిచినా ఎక్కడా అన్ని సౌకర్యములతో చేపల మార్కెట్లు నిర్మించలేదు. అందువలన ప్రభుత్వ మత్స్యశాఖ ప్రజాసేవకోసమున్నదా లేక కేవలం లాభార్జనే దాని ధ్యేయమా? అది ఎటువెళ్ళుతుందో అర్థం కావడం లేదు. రాష్ట్రంలో చేపల మార్కెట్లు లేనందు వలన మత్స్యకారులు కష్టపడి తెచ్చిన చేపలకు లాభదాయకమైన ధరలు లభించడం లేదు. మార్కెట్ల కొనుగోళ్ళలో గుత్తాధిపత్యమే, దళారులే ఇందుకు కారణం. ట్రేడర్లు సిండికేట్లుగా మారి ధరలను తగ్గిస్తున్నారు. దీని వల్ల మత్స్యకారునికి నష్టము కలుగుచున్నది. దీన్ని నివారించడానికి ప్రభుత్వ మత్స్యశాఖ వారు లేదా మత్స్యకారుల ఫెడరేషన్ వారు

చేపల మార్కెటులను స్టోరేజి, రవాణా సౌకర్యాలు ఇతర అన్ని వసతులతో అన్ని జిల్లాలో, నగరములలో ఏర్పాటు చేసి మత్స్యకారులనుండి నేరుగా చేపల కొనుగోలు చేయాలి. మార్కెటులో పోటీ వల్ల మంచి ధర లభిస్తుంది. అప్పుడు మత్స్యకారుల జీవితాలు మెరుగు పడగలవు.

## విద్యావంతులు, ఉద్యోగులు, న్యాయవాదులు, యువకులకు సంఘం పిలుపు

మన సంఘ నిర్మాణము, సేవ కార్యక్రమములలో మేధావులు, యువకులకు ఎటువంటి ప్రాముఖ్యం స్థానం లేదు. సమర్థులైన బుద్ధి జీవులు, ఉద్యోగులంటే ఒక విధమైన చిన్న చూపు, ఏవగింపు. వాండ్ల సహాయ సహకారములను, సలహాలను ఇతర కుల సంఘముల వారు ఆహ్వానించుటయే కాక, వాండ్ల సవిమర్శలను శ్రద్ధగా ఆలకిస్తుంటారు. కాని వాండ్లు విమర్శకులని కుల సంఘం నుండి దూరముంచుటకు ప్రయత్నించరు. వాస్తవమేమనగా కుల ప్రగతికి మేధావులు, ఉద్యోగులు, న్యాయవాదులు, యువకులు వెన్నెముక వంటివారు. ఆ వెన్నెముక బలిష్టంగా ఉండటానికి, నిటారుగా నిలబడటానికి అందరు చేయూత నివ్వవలసియున్నది. మానవ సమాజం బుద్ధి జీవుల మీద ఆధారపడియున్నది. వారి ద్వారా మానవతా విలువలతో కూడిన నైతిక, సేవా సమాజమును, సంఘాన్ని నిర్మించుకోవచ్చు. వారి సేవలు లేకుండా ఏ కులము, సమాజము అభివృద్ధి చెందలేదు.

బుద్ధి జీవులు, యువకులు న్యాయవాదులు తాము నేర్చిన విద్యను, జ్ఞానమును పదిమందికి పంచాలి. కులజనుల అభివృద్ధికి ఉపయోగించాలి. ఆ విధముగా చేసినప్పుడే మనము నేర్చిన విద్యా విజ్ఞానము సార్థకమువుతుంది. కాని ఈనాడు మన కులములో పుట్టి, పెరిగి, కులము పేరుతో లభించిన సౌకర్యములను రిజర్వేషన్లు వినియోగించి, అభివృద్ధి చెందిన వారెందరో కుల సంఘ సేవలో పాల్గొనుట లేదు. ఇది విచారకరమైన విషయం. మనకు పదవులు లభించినాయంటే, కేవలం ప్రతిభ, తెలివితేటల ద్వారా రాలేదు. కుల రిజర్వు కోటా క్రింద వచ్చినవని గుర్తించాలి. ఆ కులము ఉన్నతికి కృషి, సేవలు చేయకపోతే ఇంకెవరు చేస్తారు? ఆలోచించండి. ఎందుకీ మానవజన్మ? తిని, తాగి, నిద్రించి, మేడలు మిద్దెలు కట్టి, భార్యాపిల్లలతో ఆనందించడానికా? ఎన్ని చదువులు చదివియు, ఎంత ధనము సంపాదించియు, ఏమి ఫలము? తన్నొసట విధి వ్రాత తప్పించుట ఎవరితరము? మనిషి మరణానంతరము వెంట వచ్చేది ఒకటే ఒకటి అదే ధర్మం అనగా "మంచి, చెడు", "పుణ్యం, పాపము" కేవలం ఆరు అడుగుల స్థలం మాత్రమే అనే వాస్తవములను గ్రహించి స్వచ్ఛమైన మనసుతో అందరిని ప్రేమించి సేవ చేయాలి.

ఈ సంఘం ఎవరి జేబు సంస్థ కాదు, వ్యాపార సంస్థ కూడా కాదు. ప్రజలందరి సంస్థ. అందరు కుల సంఘంలో ప్రవేశించి, సంస్కరించి, ఉత్తమ సేవలకు వినియోగించు కోవాలి. సమర్థులు చేతులు ముడుచుకొని కూర్చుంటే సంఘంలో ఐక్యత, సంఘీభావం, చైతన్యం, పటిష్టత రాదు. "శరీర మాద్యంఖలు ధర్మసాధనం" అన్నారు పెద్దలు. కనుక శరీరమును ధర్మ, కర్మ సాధన చేయుటకు భగవంతుడు అందించిన వరప్రసాదము. ఇవి చేయనప్పుడు దేహమెందుకు? తిండికి చేటు, భూమికి బరువు కాకూడదు. చచ్చిన తరువాత మోసేనాడు ఏడుస్తాడు. కనుక సేవలు చేయకుండ పొట్టలు, శరీరాన్ని పెంచుకోకూడదు. తోటి

మానవులకు సేవలు చేసి శరీరాన్ని కరిగించుకోవాలి. "జంతునాం నరజన్మ దుర్లభం", దుర్లభమైన, అమూల్యమైన ఈ జన్మను దుర్వినియోగము చేస్తే, తిరిగి క్రిమి, కీటకములు, పశు పక్షి, మృగాదులుగా జన్మించక తప్పదని పెద్దలన్నారు. జీవితం క్షణభంగురమని గుర్తించాలి.

మనము ఎంత ఉన్నత స్థితి, హోదా, సంపద, పలుకుబడి సంపాదించిన మన తోటి కులసోదరులను చూసే, సమాజములో మనకు గౌరవము, మన్నన లభిస్తుంది. కావున ప్రజల ఉద్ధరణకు ఐకమత్యముతో, శక్త్యానుసారముగ అందరు కృషి చేయవలసి యున్నది. నేటి యువకులే రేపటి నవ సమాజ నిర్మాతలు, పాలకులు. సామాజిక సేవ వృద్ధుల పని మాత్రమే అనుకోవడం మంచిది కాదు. యువతరం సమాజ హితాన్ని, సేవా దృక్పథాన్ని దృష్టిలో ఉంచి ముందుకు రావాలి. "పరోపకారార్థ మిదం శరీరం". నేడు సంఘంలో అవినీతి, అక్రమాలు, మోసాలు మొదలగునవి పెరుగుతున్నాయి. వాటిని అరికట్టుటకు కుల రిజర్వేషన్ సౌకర్యముల ద్వారా ఉద్యోగములలో స్థిరపడినవారు ఇతర ప్రయోజనముల ద్వారా మెరుగు పడిన వారందరు కుల సోదరులను మరచి పోకూడదు. తమ సామాజిక, నైతిక బాధ్యతలను సక్రమముగా నిర్వహించుటకు ఉద్యోగులు, బుద్ధి జీవులు, మేధావులందరు ప్రేక్షక పాత్ర వహించక సమాజ శ్రేయస్సుకై పాటు పడుట వారి ప్రథమ బాధ్యతగా గుర్తించి, తమ కర్తవ్య నిర్వహణలో తక్షణం పాల్గొనాలని ఆశిస్తున్నాను. ఇకనైనా కులం, సంఘంపై నున్న నిస్పృహ, నిర్లక్ష్య వైఖరికి స్వస్తి చెప్పి, సంఘపనులలో అందరు చురుకుగా పాల్గొనాలి.

రాష్ట్రములోని 90 లక్షల మత్స్యకార్మికులలో నున్న బుద్ధిజీవులు, మేదావులు, న్యాయవాదులకు రానున్న ఎన్నికలలో ఒక సీటైనా ఇచ్చుటకు, అట్లే నామినేటెడ్ పదవులకు ప్రభుత్వముపై ఒత్తిడి చేయవలెను. అందరూ రాజకీయములో పాల్గొనవలెను.

## ప్రమాదబీమా పథకం

ప్రభుత్వము, మత్స్యశాఖవారు ప్రమాద బీమా పథకం క్రింద చేపల వేటలో చనిపోయిన మత్స్యకార్మికులకు ఇచ్చే ప్రమాద బీమా మొత్తాన్ని రూ. 1.3 లక్షల నుంచి రెండు లక్షలకు పెంచి మంజూరు చేయడము జరుగుచున్నది. దీని కొరకు సమర్పించవలసిన సర్టిఫికెట్లు ఏమనగా (1) చనిపోయిన (2) వారసత్వ సర్టిఫికెట్లు యం.ఆర్.ఓ./ తహశీలుదారు నుండి (3) పోస్టుమార్టం రిపోర్టు (4) పోలీసు నుంచి ఎఫ్.ఐ.ఆర్. (5) తీవ్రమైన గాయాలైనప్పుడు డాక్టర్ సర్టిఫికెట్ (6) మత్స్యశాఖ ఇన్స్పెక్టర్ రిపోర్టు (7) సంబంధిత మత్స్యకార్మికుల సొసైటి లెటరు (8) డాక్టరు చేత అంగ వైకల్యాన్ని ధృవీకరించే సర్టిఫికెటు. ఈ మొదలగు సర్టిఫికెట్లతో సంఘటన జరిగిన ఆరు (6) మాసాలలో మత్స్య శాఖ అధికారులకు తెలుపవలెను. ఈనాడు రాష్ట్రములో జీవన ఇతర రంగములలోని కుటుంబ సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే ఇస్తున్న బీమా పైకమును మత్స్యకార్మికులకు కూడ వర్తింపచేయులెనని ప్రభుత్వమును కోరవలసి యున్నది.

## ఆపద్బంధు పథకం

కుటుంబాన్ని పోషించే వ్యక్తి, ప్రమాదవశాత్తు మరణించితే ఈ పథకం ద్వారా 50 వేల రుపాయలు, సహజ మరణం పొందిన వారి కుటుంబమునకు 5 వేల రుపాయలు ఇస్తున్నారు. భర్త చనిపోయిన రెండు నెలలోపు దరఖాస్తు చేసుకోవాలి. వారి వయస్సు 18-64 సంవత్సరాల మధ్య ఉండాలి. ప్రతీ నెల 200 రుపాయిల పెన్షన్ కోసం వృద్ధులు, వితంతువుల, మరియు 18 సంవత్సరాలు నిండిన వికలాంగులు అర్హులు. వీరందరి సంవత్సర ఆదాయం 11వేల రుపాయలు మించరాదు. పై విషయములను దృష్టిలో ఉంచి ఆర్థిక సహాయము అవసరమనుకునేవారు అన్ని సర్టిఫికెట్లతో యం.ఆర్.ఓ. / తహశీలుదారుకు దరఖాస్తు చేసుకుంటే, వారు ఆర్డీఓ కు సిఫారసు చేస్తారు. కలెక్టరు అనుమతి పొందిన వెంటనే సహాయం అందుతుంది. ఈ పథకం కేంద్ర ప్రభుత్వం వారి జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (యన్.ఎఫ్.బి.ఎస్.) కింద అమలు జరుగుతున్నది.

## ప్రేమలు, పెళ్ళిల్లు, వివాదాలు, పరిష్కారములు

ఆడపిల్లకు 18 సంవత్సరాలు, మగపిల్లలకు 21 సంవత్సరముల వయస్సు తరువాతనే వివాహములు చేయవలెనని నిర్ణయించినారు. వివాహముల నమోదు చట్టం 2002 ప్రకారం, వివాహములను నమోదు చేయుటకు కలెక్టరును రిజిస్ట్రారుగా నియమించినారు. అన్ని వివాహములను రిజిష్టరు చేయకపోతే నేరంగా పరిగణించగలరు. ఇద్దరు ప్రేమించి చేసుకున్న పెళ్ళిల్లు, తల్లిదండ్రులు, కుల సమాజము సమ్మతి తో జరుగుచున్న వివాహములు ఉన్నవి. పెళ్ళిళ్ళు స్వర్గంలోనే నిర్ణయమై ఉంటాయంటారు. పెళ్ళంటే మూడు ముళ్ళు, ఏడు అడుగుల బంధం, ఏడు జన్మల అనుబంధం అన్నారు. ధర్మార్థ కామ మోక్షాలను సాధించుటకు వివాహ వ్యవస్థ చాలా అవసరము. ఎక్కడో ఏమి తెలియని అమ్మాయిని ఒకరికొకరు చూడని అబ్బాయిని జతచేసిన ఇద్దరు కలసి కాపురం చేస్తారన్న నమ్మకమున్నది కాని గ్యారంటి లేదు. ఎప్పుడో ఒకసారి మనస్పర్ధలు కలిగి, తగవులు పెరిగి, విడాకులకు దారి తీయవచ్చు. ఒక భార్య కాని, భర్త కాని జీవించియుండగ రెండవ భార్యను లేదా భర్తను చేసుకోవటం లోక సమ్మతముకాని నేరము. ఆ వివాహము రద్దు చేయబడును. అనివార్య పరిస్థితులలో తగిన కారణము లేకుండా రెండవ సంబంధము కుదుర్చుకుంటే, మొదటి భార్యకు కాని భర్తకు కాని జీవన భృతి, మనోవర్తి ఇవ్వవలసియుంటుంది.

పుణ్యం కొద్ది పురుషుడు, దానం కొద్ది బిడ్డలు అన్నారు. పూజలు, పుణ్యాల సంగతి ఎలా ఉన్నా, పురుషాధిక్య ప్రపంచంలో భర్తలు, భార్యలను కొట్టడం, వేధించడం పురాణ కాలంనుంచి ఉన్నదే. కాని నేటి స్త్రీ ఇంటి నాలుగు గోడలకే పరిమితం కాదు. భర్తతో సమానంగా సంపాదించి తెస్తుంది. అంతేకాదు నేటి స్త్రీ పురుషుని ఆస్తి కాదు. అన్నింటా మొగవానితో సమానం. నా పెళ్ళాం, నా ఇష్టం అనే రోజులు పోయాయి. భార్యను సాటి మనిషిగా గుర్తించి గౌరవించాలి. ఇన్నాళ్ళు శారీరక హింసకు గురైతేనే ఫిర్యాదు చేసే అవకాశం ఉండెను. కాని ఈ కలియుగములో ఇప్పుడు శారీరక హింసతో పాటు మానసిక, లైంగిక,

ఆర్థిక ఇతర అన్ని రకాల వేధింపుల నుంచి రక్షణ పొందే అవకాశము "గృహ హింస నిరోధక చట్టం" ద్వారా లభించినది. స్త్రీల రక్షణకు ప్రభుత్వం బాధ్యత వహించేలా చేస్తుంది. నేరం రుజువైతే జైలు, జరిమాన రెండూ విధించవచ్చు.

ప్రపంచం వేగంగా మారుతున్నది. మనుషుల వేషభాషలలో మార్పులు వచ్చినవి. అట్లే మనసులలో, హృదయములలో కూడ మార్పులు జరిగినప్పుడే భార్య భర్తలు ఏమి గొడవలు లేక సుఖశాంతులతో ప్రశాంతముగ ఉండగలరు. కట్నకానుకలు ఇచ్చుట, తీసుకొనుట నేరం. పెళ్ళి చేసిచూడు, ఇల్లు కట్టి చూడు అన్నట్లుగా ఖర్చులు విపరీతముగా పెరుగుచున్నవి. కట్నకానుకలు ఇతర ఖర్చుల వలన కొందరు ఆడపిల్లల పెళ్ళిల్లు చేసి, అప్పులు తీర్చలేక అనేక బాధలు పడుచున్నారు. అందువలన "వరకట్న నిషేధ" చట్టాన్ని అందరు అమలు చేయాలి. ఈ దురాచారాన్ని నిర్మూలించవలసిన బాధ్యతను అందరు గుర్తించి, ఇక ముందు ఎవరైనా కట్నం కానుకలు ఇచ్చినా, తీసుకున్నవారిపై కఠిన చర్యలు తీసుకొనుటకు అందరి సమ్మతముతో తీర్మానములు చేయవలసియున్నది. గతంలో కులములో నున్న ఇచ్చి పుచ్చుకునే బియ్యం, చీరె, సారెలు మొదలగు అనవసర ఖర్చులను అందరి సమ్మతముతో నిలిపివేసినారు. ఇంకా మిగిలియున్న కుల సాంప్రదాయములు, ఆచారములలో మార్పులు చేయవలసియున్నది. అవి యొట్లో అందరము కలసి, చర్చించి ఐకమత్యముతో నిర్ణయములు, కట్టుదిట్టములు చేయుట చాలా అవసరము.

వరకట్న నిషేధ చట్టం ప్రకారం వివాహంలో వధూవరులకు వచ్చిన కట్నకానుకల జాబితా వారి వారి పేర్లతో తయారు చేసి, వారిరువురి సంతకాలతోపాటు, పెళ్ళి పెద్దల సంతకాలు తీసుకుని పెట్టుకోవాలి. వధువు పేరుతో వ్రాసుకున్న కానుకలన్నీ స్త్రీధనంగానే పరిగణిస్తారు. దీనిపై సర్వహక్కులు వధువుకు మాత్రమే ఉంటాయి. ఇది చట్టం ప్రకారం సాక్ష్యంగా చూపించవచ్చు. హిందు వారసత్వ (సవరణ) చట్టం -2005 ప్రకారము కుమార్తెలకు పుట్టుకతోనే ఆస్తి హక్కుల విషయంలో కుమారుడితో పాటు సమాన హక్కులున్నాయి. అట్లే ఉమ్మడి ఆస్తికి సంబంధించిన ఋణాల విషయంలో కూడా కుమారుడిలాగానే కుమార్తెకు సమాన బాధ్యత ఉన్నాయి.

## కులఖాను బాపు - మీటింగులు

పెళ్ళిల్లు ఇతర కుల మీటింగులప్పుడు "ఖానుబాపు" పేరుతో వధూవరుల తల్లిదండ్రుల నుండి కొంతపైకము కచ్చితముగా వసూలు చేయుచున్నారు. ఆ పైకము దేనికి ఉపయోగిస్తారు. దాని వలన కలిగే లాభములు, సౌకర్యము లేమిటని ప్రశ్నిస్తే, సరియైన సమాధానము చెప్పక, ఇది తరతరాల నుండి జరుగుచున్న ఆచారము. ఇందులో ఎవరు జోక్యము కలిగించుకోవద్దన్నారు. మూఢాచారముల వల్ల మంచికి బదులు చెడుపు ఎక్కువగా జరిగే వీలున్నది. ఏది ఏమైనా ఆ పైకము దుర్వినియోగము కాకుండా జాగ్రత్తలు తీసుకోవలసి యున్నది.

ప్రభుత్వము నిషేధించిన తంబాకు, సిగరెట్లు, బీడీలు, మద్యం, మత్తు పదార్థములు కుల మీటింగ్‌లలో

పంచి, ఉపయోగించి సోదరుల ఆరోగ్యమునకు హాని కలిగించవద్దు. వీటికి బదులుగా పుచ్చడి పండ్లు, కిస్‌మిస్‌లు, యాలకులు, తీపి వస్తువులు పంచుట శ్రేయస్కరముగా నుండును.

## సంఘు పదవులు - సేవ - ప్రచారము

ప్రజల దృష్టిలో నాయకులందరు ఒకే గూటి పిట్టలే. కుల ప్రజల సమ్మతము లేకుండ సంఘములను సృష్టించి స్వార్థమునకు ఉపయోగించుకుంటు 2,3 జోడు పదవులను ఒకే వ్యక్తి ఆక్రమించుట సంఘనియమమునకు విరుద్దం. ఆశకు పరిమితం ఉండాలి. మన కులములో ఎందరో సమర్థులు, విద్యావంతులు, ఉత్సాహముగల యువతీ, యువకులున్నారు. వారందరికి అవకాశము కలిగించాలి. అందువలన ఒక వ్యక్తికి ఒకే పదవి, ఆ పదవిలో ఒక టరం మాత్రమే ఉండాలి.

నాయకులకు తమ పేరు, పత్రికల ద్వారా తెలియజేయడం ఆనందం. అట్లు లేకుండా ఏ పని చేయమన్నా చేయరు. సాంఘిక సేవను అలంకార, తమాష చర్యలుగా చేయవద్దు. ఆత్మ తృప్తి కోసం చేయాలి. పేరు ప్రతిష్టల కోసం చేసే వారికి ప్రచారం అవసరం. కేవలం సేవా దృక్పథంతో చేసేవారికి ప్రచారం, ఆడంబరము అనవసరం. ఆచరణయే ముఖ్యంకాని ప్రచారం కాదు. సేవ చాలా ప్రధానమైనది. దైవాన్ని పొందడానికి సేవ చక్కని మార్గం. మానవ సేవయే మాధవ సేవ అని అందరి నమ్మకము. భగవంతుని ప్రతిబింబమే సమాజం. కాబట్టి మనము సమాజానికి నిరంతరము సేవ చేయాలి.

వ్యక్తిగత అభిప్రాయములు, ఊహలు, ఆలోచనలకు, సంఘ సమిష్టి నిర్ణయములకు తీర్మానములకు చాలా బేధమున్నది. వ్యక్తులు తమ అభిప్రాయములను వ్యక్తిగతముగానే ప్రచారము చేసుకోవాలి. కాని కుల సంఘము పేరుతో, ఆ సంఘ పదవితో చేయకూడదు. కులమును, సంఘమును వ్యక్తులు తమ స్వార్థమునకు వాడుకొనుట కుల సాంప్రదాయము, నియమమునకు విరుద్ధము. ఈ విషయములో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. స్వార్థం కోసం తమను బలి పశువును చేయడానికి ప్రయత్నించే వారి ఆటలు కట్టించాలి.

ప్రపంచములో ఎక్కడ మంచి ఉన్నా తెలుసుకుని, ఆ మంచి పనులను మన రాష్ట్రములో ఆచరించవచ్చు. కొందరు నాయకులు మన రాష్ట్రములోని పదవులతో సంతృప్తి చెందక, కేంద్రంలో గాని ఇతర రాష్ట్రములలో గల పదవులను పొంది, అక్కడ జరిగే మీటింగులకు వెళ్ళుచున్నందుకు సంతోషము. కాని వేరే రాష్ట్రములలో మత్స్యకార్మికులకు అందిస్తున్న సౌకర్యములు, ప్రయోజనములను మన రాష్ట్రములో నున్న వాటితో పోల్చుకొని, ఇక్కడ జరుగుచున్న అన్యాయాలను, అక్రమాలను గుర్తించి వాటి నివారణకు కృషి చేయాలి. కాని అట్లు చేయనందుకు విచారము కలుగుచున్నది.

## పడిగెల మత్స్యకారులు - పెత్తందార్ల దౌర్జన్యం

ప్రపంచము సమరభూమి, పరీక్షా కేంద్రము. ఇచ్చట భయపడినా, వెనకడుగు వేసినా నామరూపాలు లేకుండా పడిపోవుదుము. ధైర్యము గలవారే సమరములో సఫలమగుదురు. పిరికి వారు

దాసులగుదురు. "బాంచెన్ దొరా కాల్మొక్కుత దొరా" అంటే కష్టాలు దూరం కావు. పెత్తందార్ల దౌర్జన్యం ఎక్కువగును. సర్దుకుపోయే బానిస మనస్తత్వం విడిచిపెట్టి, ఎవరు ఎన్ని చెప్పినా మనస్సుకు నచ్చినట్లు చేసుకొనే పట్టుదల, ధైర్యం అలవర్చుకోవాలి. నిజామాబాద్ జిల్లాలో గతంలో ముచుకూరు, వెల్మల యితర గ్రామములలో నున్న కుల ప్రజలకు జరిగినట్లే, పడిగెల గ్రామ కుల ప్రజలను ఆర్థికముగా చేపల సంపదను నష్టము చేసిన, సాంఘిక బహిష్కరణ చేసినా, పెత్తందార్ల గొంతెమ్మ కోరికలకు తలవొగ్గక, ధైర్యముతో ఆత్మవిశ్వాసముతో పోరాడినందుకు సంతోషముతో వారికి అభివందనములు తెల్పుచున్నాను. మత్స్యకార్మికులందరు "మన కర్మలింతే, ఏం బతుకులో పాడు బతుకు"లని చేతులు ముడ్చుకొని కూర్చుంటే మీరు నమ్మిన దేవుడు వచ్చి మిమ్ములను కాపాడడు. ధైర్యముతో అందరు కలసి మెలసి ఐకమత్యముగ పోరాడవలెను. "ధైర్యమే సాహస లక్ష్మి" అన్నారు.

ప్రతి గ్రామములో ఏదో ఒక వృత్తి చేసుకుంటూ నివసించే వారే అధిక సంఖ్యలో ఉంటారు. గ్రామానికి ఉపయోగపడే వృత్తిపని వారిని ఆదుకునేందుకు గ్రామ ప్రజలందరు ఒకరికొకరు అన్ని విధాలుగా దోహద పడిన నాడే అన్ని వృత్తుల వారు సభ్య సమాజములో నిలదొక్కుకోగలరనే వాస్తవమును అందరూ గ్రహించాలి. చెరువుల కౌలు పైకము చెల్లించి చేపల వేట సమయములో పెత్తందార్లు దౌర్జన్యముతో కొంత "మామూళ్ళు" ఇవ్వమని లేకుంటే చేపలు పట్టుకోకుండా చేయు చర్యలను అరికట్టుటకు గ్రామ రాజకీయాలలో పాల్గొన్నప్పుడే ప్రగతిని సాధించగలము. అందువలన రాబోయే గ్రామ పంచాయతీ, జనరల్ ఎన్నికలలో పాల్గొని వృత్తి పరమైన హక్కులను, సాంఘిక న్యాయము కొరకు ఐకమత్యముతో పోరాటం సాగించవలెను.

## మానవసేవయే మాధవసేవ

వర్తమానాన్ని అర్థం చేసుకొనుటకు గతం అవసరము నిరంతరము ఉంటుంది. గతకాలపు విలువలు, సేవలు, త్యాగములు, మంచిపనులు, అంతరించి పోయి "ఉరగలవాడిదే బర్రె" అనే సామెత నిజమవుతున్నది. జరుగుచున్న దుశ్చర్యలు, అక్రమపద్ధతులు అంతం కావలెను. ఒకప్పుడు నాయకులు ప్రజలకు సేవచేయాలన్న సత్సంకల్పంతో రాజకీయాల్లోకి, సాంఘిక కులసంఘముల్లోకి వచ్చేవారు. అటువంటి నిస్వార్థ సేవాతత్పరుల తరం అంతరించిపోయింది. ఇప్పుడు కేవలం పదవుల కోసం, వాటిని అడ్డం పెట్టుకొని ఆస్తులు పెంచుకోవడం కోసం రాజకీయాల్లోకి, కులసంఘాల్లోకి వస్తున్నారు. అధికారమే పరమావధి కావడంతో పదవులను ఆక్రమించి నియమవిరుద్ధంగా నడుస్తున్నారు. అందుకే ప్రజలు జాగ్రత్తగా నుండాలి. మనిషి సంఘజీవి. ఒంటరిగా జీవించలేడు. ఇష్టం ఉన్నా లేకపోయినా సంఘ నియమాలను, మర్యాదలను పాటించవలెను. సంఘంలోని సభ్యులందరు ఒకరికొకరు సేవకులే కాని కొందరు ఇతరుల మేలు కొరకు మేము సేవలు చేస్తున్నామంటున్నారు. మనము సేవలు చేయకపోతే ప్రజలు బతుకలేరా? అయిన సమాజ కులాభివృద్ధికి నియమబద్ధమైన సంఘం, వాటి సేవలు అవసరము. మనము చేసే సేవలన్నీ మనల్ని ఉద్ధరించుకొనుటకే, అందులోనే మన స్వార్థము, పరమార్థము,

ప్రయోజనము, గౌరవములున్నవి. కేవలం పేరు ప్రతిష్టలు, ప్రతిఫలాపేక్షను ఆశించి చేసే సేవ "మానవసేవయే మాధసేవ" కాజాలదు. సమాజమునకు కృతజ్ఞత లేని మానవుడు క్రూరమృగముకంటే హీనుడు.

## చేసిన మంచి పనిని ప్రోత్సహించాలి.

నేను ఏమి చేసినా, నన్ను అభిమానించే గౌరవించే ప్రజల కోసం నిస్వార్థముగ చేసినాను. ఎవరైనా ఏదైనా చేసిన ప్రతి చిన్న పనిని, సేవను అందరూ గుర్తించాలి. పొగడాలి, ప్రోత్సహించాలి. ఇంతకంటే వేరే ఏమి చేయలేము. నేను చేసిన సేవ చాలా తక్కువ. చేయవలసినది ఎంతో ఉన్నది. స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరములు గడచిన గూండ్ల, బెస్త, ఇతర మత్స్యకార్మికుల ప్రజల బతుకుల్లో రావలసినంత మార్పు రాలేదు. ఎక్కడున్నావు గొంగలి అంటే నీవు పడవేసిన స్థలములోనే ఉన్నానన్నట్లుగనున్నది. గోరంతను కొండంతలు చేసి వ్రాయలేదు. పై విషయములన్ని ముమ్మాటికి నిజం.

## నేటి కర్తవ్యం

సంఘ విషయములు తెలుపుతూ, నేను కార్యాచరణ నివేదిక వ్రాసి అందరి నాయకులకు పంపి అయిదు సంవత్సరములు గడిచినవి. శ్రీ ఎ.ఎల్. మల్లయ్యగారు కాని అట్లే శ్రీ కె. కృష్ణ గారు కాని గడచిన సంవత్సరములలో సంఘములో చేసిన చర్యలను ధృవీకరింపచేయుటకు, నియమబద్ధముగా, సక్రమముగ, చేయుటకు మహాసభలు జరిపి ఎన్నికలు కూడ జరుపవలసి యుండెను. కాని ఎందుకో వారు మహాసభలను నిర్వహించలేదు. అందువలన ఎక్కడినుంచో ఎవరో వస్తారని, ఏదో చేస్తారని సంఘీయులందరు చేతులు ముడుచుకొని కూర్చుండి, ఎదురుచూడకుండా, ఏ జిల్లా సంఘం వారైనా లేదా హైద్రాబాద్ జంట నగర సంఘము వారైన, అన్ని జిల్లాలోని సంఘాభిమానులను, నాయకులను, అన్ని గ్రూపులవారిని పిలిపించి, ప్రదేశ్ గంగ పుత్ర సంఘం పునఃనిర్మాణ అసాధారణ సమావేశము జరిపి, చర్చించి, అందరి సమ్మతముతో ఆహ్వాన, అడహక సంఘము ఏర్పాటు చేయవలెను. ఆ సంఘము వారు అన్ని జిల్లాలు తిరిగి, విషయములు సేకరించి, మహాసభ జరిపి, ఎన్నికల ద్వారా నూతన కార్యనిర్వాహక సంఘమును అందరి ఐకమత్యముతో ఎన్నుకొనగలరు. కలసియుంటే కలుగును సుఖము, బలము అన్నట్లుగా పాతకక్షలు, ద్వేషములు మరచి, అందరు ప్రేమతో, సోదరభావముతో "ఒకే సంఘం, ఒకే నాయకత్వము" ద్వారా మనకు లభించవలసిన హక్కులను, సౌకర్యములను సాధించుటకు కృషి చేయవలసిన బాధ్యత అందరిపై నున్నది.

## రెండు అవతారములు

లోకంలో పాపం ఎక్కువైనప్పుడు జీవులకు రక్షణ కల్పించడానికి, దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం జంతుజాలాల్లోను అవతారములు, మహానుభావులు భూమి మీద పుడుతుంటారు. మహావిష్ణువు ధర్మ సంరక్షణార్థం ఇప్పటివరకు పది అవతారము లెత్తినారు. వీటినే లీలావతరాలంటారని మన పురాణములు

